



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 300 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 6 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :300 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 6 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## అమరావతికి మరో 20 వేల ఎకరాలు...
# సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

- సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం
- రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్
- నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే
- నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి
- గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు. అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## చిన్నారుల కలల సాకారానికి
# అండగా నిలుస్తాం

- చదువు కోసం కమిషనర్‌ను వేడుకున్న చిన్నారులు... చలించిపోయిన మంత్రి నారా లోకేశ్
- చదువు చెప్పించాలని కమిషనర్‌ను వేడుకున్న నెల్లూరు చిన్నారులు
- వారి దీనస్థితిపై స్పందించిన మంత్రి నారా లోకేశ్
- పిల్లల విద్యాభ్యాసానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- పేదరికాన్ని జయించే ఆయుధం చదువేనని వ్యాఖ్య
- చిన్నారుల కలలు సాకారం చేసేందుకు అండగా ఉంటామని హామీ

పెన్ పవర్ డెస్క్:చదువుకోవాలన్న తపనతో ఇద్దరు చిన్నారులు అధికారులను వేడుకున్న ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా చలించిపోయారు. ఆ పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను తక్షణమే ఆదేశించారు. వారి కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, నెల్లూరు నగరంలోని వీఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమను బడిలో చేర్పించాలంటూ

వివరాలు 2లో..

## మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి



పెన్ పవర్ డెస్క్: రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు.

వివరాలు 2లో..

## భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం..
# రోడ్లన్నీ జలమయం

- హైదరాబాద్ నగరంలో పలుచోట్ల కుండపోత వర్షం
- బేగంబజార్, కోఠి, ఖైరతాబాద్ సహా ప్రధాన ప్రాంతాలు జలమయం
- రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- పలు ముఖ్యమైన రహదారులపై నిలిచిపోయిన ట్రాఫిక్
- పనులపై బయటకు వెళ్లిన ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు



పెన్ పవర్ డెస్క్:భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆకస్మికంగా కురిసిన కుండపోత వర్షానికి నగరంలోని పలు ప్రధాన ప్రాంతాలు జలమయమ య్యాయి. కార్యాలయాలు, ఇతర పనుల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని కోఠి, బేగంబజార్, అబిడ్స్, సుల్తాన్ బజార్, బషీర్ బాగ్, నాంపల్లి,

వివరాలు 2లో..

## ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..
# గోయల్ గుండెలు బాదుకుంటారు

- అమెరికా సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని రాహుల్ విమర్శ
- మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం ఖాయమన్న రాహుల్
- జులై 9 గడువులోగా భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై తీవ్ర చర్చలు
- గడువుల కోసం ఒప్పందాల్లో తొందరపడబోమని స్పష్టం చేసిన కేంద్రం

పెన్ పవర్ డెస్క్:అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవా లంటూ సవాల్ విసిరారు.మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు

వివరాలు 2లో..



## ఐదేళ్లు అరాచకాలు చేసి..
# ఇప్పుడు నీతులు చెబుతున్నారా?



పెన్ పవర్ డెస్క్: వైకాపా ఖాళీ అవడం ఖాయమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైకాపా నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్లు అరాచకాలు చేసి, ప్రజలను పీడించుకొని తిని.. నీతులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. త్వరలో వైకాపా కార్యాలయానికి టూ-లెట్ బోర్డు పెట్టబోతున్నారని.. అందుకే ఆందోళనలో ఆ పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బియ్యం కొట్టేసిన దొంగతో ప్రెస్ మీట్ పెట్టించడం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. దొంగలతో ప్రయాణం చేస్తున్న జగన్ రెడ్డి.. పెద్ద దొంగ అని మంత్రి అన్నారు. సింగయ్య మృతికి సంబంధించి విజువల్స్ అంతా క్లియర్‌గా ఉంటే తమకు ఎలాంటి సంబంధం లేదని జగన్ రెడ్డి

వివరాలు 2లో..

## శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్...
# పోలీసులపై స్మగ్లర్ల దాడి



- శేషాచలంలో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్ల ఎదురుదాడి
- అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటన
- తమిళనాడుకు చెందిన స్మగ్లర్ గోవిందన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- రూ. 80 లక్షల విలువైన 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- తప్పించుకున్న మరో 10 మంది కోసం ముమ్మర గాలింపు
- స్మగ్లర్ల నుంచి కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్న అధికారులు

వివరాలు 2లో..

## తాడిపత్రికి వెళ్లేందుకు పెద్దారెడ్డి మరో ప్రయత్నం

- తాడిపత్రి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మరో ప్రయత్నం
- అనుమతి కోరుతూ ఎస్పీ జగదీశ్‌కు తాజాగా లేఖ
- హైకోర్టు ఆర్డర్ ఉన్నా అనుమతి కోసం ఎదురుచూపులు



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లా తాడిపత్రి రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నాలు స్థానికంగా ఉత్కంఠ రేపుతున్నాయి. వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చిన 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని తాడిపత్రిలో నిర్వహించాలని ఆయన నిర్ణయించారు. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎస్పీ జగదీశ్‌కు తాజాగా ఓ లేఖ రాశారు. ఈ లేఖతో తాడిపత్రిలో ఆయన ప్రవేశం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.

వివరాలు 2లో..

## సుపరిపాలనలో తొలి అడుగు... కరపత్రాలతో
# ప్రజల్లోకి వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు




- 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు
- శ్రీకాకుళం జిల్లాలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ముఖాముఖి
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలను వివరించిన మంత్రి
- సూపర్ సిక్స్ హామీలను దాదాపుగా నెరవేర్చామని వెల్లడి
- రాష్ట్రానికి పరిశ్రమలను తిరిగి తీసుకువస్తున్నామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## మనుషుల్ని చంపడమే
# ఆయన పని
## పుతిన్‌పై ట్రంప్ ఆగ్రహం

- ట్రంప్, పుతిన్ మధ్య విఫలమైన శాంతి చర్చలు
- పుతిన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన డొనాల్డ్ ట్రంప్
- యుద్ధ విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన రష్యా
- చర్చలు ముగిశాక ఉక్రెయిన్‌పై పెరిగిన దాడులు
- గంటపాటు మాట్లాడినా ఎలాంటి పురోగతి లేదని ట్రంప్ వెల్లడి
- ఇప్పటికి ఆరుసార్లు భేటీ అయినా ఫలితం శూన్యం



పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు మరోమారు విఫలమయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిపిన చర్చల్లో ఎటువంటి పురోగతి లేకపోవడంతో ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పుతిన్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇరువురు నేతలు దాదాపు గంటసేపు ఫోన్ లో సంభాషించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మారలేదుగా అంతేనా?

వైసీపీలో నాయకత్వంపై నేతలకు ఇంకా నమ్మకం కలగడం లేదు. జనంలో పార్టీ పట్ల కొంత పాజిటివ్ వేవ్స్ కనిపిస్తున్నా అది నిలబెట్టుకుంటారన్న నమ్మకం నేతలకు లేదు. అందుకు నాయకత్వ వైఖరి కారణం. జగన్ ఇంకా తన పాత వైఖరిని అవలంబిస్తున్నారు. కోటరీ మధ్యనే ఆయన ఇంకా కూరుకుపోయి ఉన్నారు.అనేక మంది నేతలు కోటరీపై విమర్శలు చేస్తూ బయటకు వెళ్లిపోయాని జగన్ తీరు మారలేదని అంటున్నారు. అందుకు కారణం వారిని జగన్ బలంగా నమ్మడమేనని, అంతకు మించి వారి చేతుల్లో జగన్ ఉన్నారని నేతలకు స్పష్టమయింది. అందుకే నేతలు గతంలో మాదిరిగా ఉత్సాహంగా జగన్ పిలుపు నిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని అంటున్నారు.

**వాస్తవ పరిస్థితులు...**

జగన్ చుట్టూ ఇంకా కోటరీ చుట్టుముట్టి ఉందని, దాటిని దాటుకుని వెళ్లి వాస్తవ పరిస్థితులు చెప్పేందుకు వీలు కలగడం లేదంటున్నారు. తమ నియోజకవర్గాలు మాత్రమే కాదు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులతో పాటు నేతలపై నమోదవుతున్న కేసులు ఒకవైపు పార్టీకి దూరం చేస్తుంటే మరొక వైపు కోటరీ తో జగన్ కు, లీడర్లకు మధ్య గ్యాప్ పెరిగిందంటున్నారు. పార్టీకి నాయకత్వం వహించేవారు జనంలో నిత్యం తిరిగే నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. దానికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకోవడానికి వీలుంటుంది. కానీ జగన్ నిర్వహిస్తున్న సమావేశాలన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయన్నది ఎక్కువ మంది నాయకుల అభిప్రాయం.

**సీనియర్ నేతల సలహాలు...**

వైసీపీలో సీనియర్ నేతలకు కొదవ లేదు. రాజకీయ అనుభవం ఉన్నవాళ్లున్నారు. దశాబ్దాల నుంచి రాజకీయాలను ఒడిసిపట్టిన నేతలను కూడా జగన్ ఉపయోగించుకోవడం లేదంటున్నారు. సీనియర్ నేతలు అని కూడా చూడకుండా తాను చెప్పిందే వినాలని, కోటరీ చెప్పిన మాటలనే సమావేశాల్లో జగన్ చెబుతుండటంతో నేతలు చేష్టలుడిగి చూస్తున్నారు. గత ఎన్నికల్లో ఇంత దారుణంగా దెబ్బతిన్నప్పటికీ, కేవలం పదకొండు సీట్లకే పరిమితమయినా దానిపై కనీసం సమీక్షలు చేయకుండా, కారణాలు అన్వేషించకుండా భవిష్యత్ లో ఏం చేయాలన్న దానిపై సీనియర్ నేతలతో చర్చించకుండా కార్యక్రమాలను ప్రకటించడం పట్ల కూడా పలువురు నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**వ్యతిరేకతపైనే...**

ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, నాలుగేళ్లలో మరింత వ్యతిరేకత పెరిగి వైసీపీ విజయం ఖాయమని జగన్ అనుకుంటున్నారే తప్పించి ఫీల్డ్ లెవెల్లో పరిస్థితులను తెలుసుకుని దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్న ధ్యాస కనిపించడం లేదని నేతలు వాపోతున్నారు. అందుకే దాదాపు ఎనభై శాతం మంది నేతలు కోటరీకి భయపడి అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ, సమావేశాల్లో జగన్ చెప్పిన దానికి తలూపి వస్తున్నారని అంటున్నారు. నిజానికి గత వైసీపీ హయాంలో చేసిన తప్పులను తెలుసుకుని తిరిగి తాము అధికారంలోకి వస్తే వాటిని అమలు చేయమని ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన సమయంలో అధికార పార్టీ వ్యతిరేకతపైనే జగన్ ఆధారపడి ముందుకు వెళుతున్నారంటున్నారు. అదే ఇప్పుడు ఫ్యాన్ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్... పోలీసులపై స్మగ్లర్ల దాడి

శేషాచలం అడవుల్లో 'పుష్ప' సినిమా సీన్ కనిపించింది. ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిలో ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, సుమారు రూ. 80 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సుండుపల్లి మండలం కావలిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను ఒక డంపింగ్ కేంద్రం నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులను చూసిన సుమారు 11 మంది స్మగ్లర్లు, కూలీలు వారిపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో పోలీసులు ధైర్యంగా వారిని ఎదుర్కొని, తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సందర్భంగా, రూ. 80 లక్షల విలువ చేసే 26 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు కత్తులు,

రెండు గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. గోవిందన్‌పై గతంలోనూ ఇలాంటి నాలుగు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. పరారైన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. తమిళనాడు నుంచి కొందరు వ్యక్తులు ఈ ప్రాంతంలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం ఉండటంతో గ్రామాల్లో నిఘా పెంచామని పోలీసులు తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు... కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజల్లోకి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలంలోని చిన్న బమ్మిడి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.

చిన్న బమ్మిడి గ్రామానికి చేరుకున్న అచ్చెన్నాయుడికి స్థానిక ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలోని ప్రతి ఇంటి గడప తొక్కుతూ, ప్రభుత్వ పనితీరును ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో మేలు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు తీరును, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వారికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్

సిక్స్ హామీలను తమ ప్రభుత్వం దాదాపుగా నెరవేర్చిందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితో తిరిగి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం.. రోడ్లన్నీ జలమయం

- మొదటి పేజీ తరువాయి

హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతాల్లో రహదారులు నీటితో నిండిపోయాయి. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వర్షం కారణంగా వాహనదారులు, పాదచారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి అవస్థలు పడ్డారు.

# ఐదేళ్లు అరాచకాలు చేసి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?

- మొదటి పేజీ తరువాయి

తప్పిం చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య మృతితో ఎలాంటి సంబంధం లేనప్పుడు కుటుంబాన్ని ఎందుకు పరామర్శించారని మంత్రి ప్రశ్నించారు. కక్షపూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారని విమర్శించారు.

# చిన్నారుల కలల సాకారానికి అండగా నిలుస్తాం

- మొదటి పేజీ తరువాయి

కమిషనర్‌ను ప్రాధేయపడ్డారు. ఈ విషయం మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో మంత్రి లోకేశ్ దృష్టికి వెళ్లింది.

ఈ ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే బలమైన సాధనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్న కసి, పట్టుదల ఉంటే ఎలాంటి కష్టాలనైనా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ఈ చిన్నారుల ఆశయ సాధనకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని కూడా ఆయన తన పోస్టుతో పాటు పంచుకున్నారు.

# మనుషుల్ని చంపడమే ఆయన పని

- మొదటి పేజీ తరువాయి

ఈ చర్చల అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, "పుతిన్ మారరు. ఆయనకు మనుషులను చంపుతూనే ఉండాలని ఉంది. ఇది ఏమాత్రం మంచిది కాదు" అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. "ఈ రోజు మా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. ఉక్రెయిన్ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను" అని తన నిరాశను వ్యక్తం చేశారు.

తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ చేసిన సూచనను పుతిన్ తిరస్కరించినట్లు ఆయన సహాయకుడు యూరీ ఉష్కోవ్ ధృవీకరించారు. యుద్ధంలో తమ లక్ష్యాలను సాధించేందుకే కట్టుబడి ఉన్నామని రష్యా స్పష్టం చేసింది. అయితే, దౌత్యపరమైన పరిష్కారానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ ఫోన్ కాల్ ముగిసిన కొద్దిసేపటికే రష్యా సేనలు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు మరో 13 నగరాలపై భీకర దాడులకు దిగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన కోసం ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు జరగడం ఇది ఆరోసారి.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు.. గోయల్ గుండెలు బాదుకుంటారు

- మొదటి పేజీ తరువాయి

విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు,

పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.

# తాడిపత్రికి వెళ్లేందుకు పెద్దారెడ్డి మరో ప్రయత్నం

- మొదటి పేజీ తరువాయి

ఒకప్పుడు టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డికి ఎదురైన పరిస్థితులే ఇప్పుడు కేతిరెడ్డికి ఎదురవుతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వాస్తవానికి, కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని, ఆయనకు తగిన భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏప్రిల్ 30వ తేదీన స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ, గతంలో ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలు, తాజాగా ఆయన రాసిన లేఖ నేపథ్యంలో ఈసారి పోలీసు యంత్రాంగం ఎలా స్పందిస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేతిరెడ్డికి అనుమతి లభిస్తుందా లేదా అనే విషయంపై తాడిపత్రి రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది.

# మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి

- మొదటి పేజీ తరువాయి

అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని నారాయణ స్పష్టం చేశారు.

**సీఆర్‌డీఏ నిర్ణయాలు**

రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్‌ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం

అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ ప్రతిపాదనకు అథారిటీ ఆమోదం

మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం

అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి

వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా

భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం

సీబీఐ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల భూ కేటాయింపులకు ఆమోదం

రాజధానిలోని ఈ–15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం

పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు ఆమోదం.

# గుడివాడ వన్ టౌన్ పీఎస్ కు వెళ్లిన కొడాలి నాని

రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై దాడి కేసులో బెయిల్

షరతుల్లో భాగంగా గుడివాడ పీఎస్ కు వెళ్లిన కొడాలి నాని

పీఎస్ లో సంతకం చేసిన మాజీ మంత్రి



వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హాజరయ్యారు. ఓ కేసులో భాగంగా కోర్టు విధించిన ముందస్తు బెయిల్ షరతులను పాటిస్తూ ఆయన పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకం చేసి వెళ్లారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన, ఇటీవల మళ్లీ గుడివాడలో కనిపిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే, గుడివాడ మాజీ ఎమ్మెల్యే, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై దాడి జరిగిన ఘటనలో కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్ట్ కాకుండా ఉండేందుకు ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే, కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని హైకోర్టు సూచించడంతో, ఆయన గుడివాడ కోర్టును ఆశ్రయించారు.అక్కడ అవసరమైన పత్రాలు సమర్పించగా, గుడివాడ కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆ షరతుల్లో భాగంగానే కొడాలి నాని ఈ రోజు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకం చేశారు. గతంలో ఆయన అరెస్ట్ అయ్యారంటూ వచ్చిన వదంతులను పోలీసులు అప్పుడే ఖండించిన విషయం తెలిసిందే. తాజా పరిణామంతో ఆయన బెయిల్ షరతులను పాటిస్తున్నట్లు స్పష్టమైంది.




# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా


## గొర్రెలమెట్ట స్కూల్ శిథిలావస్థలో, చర్చిలో విద్యా బోధన...!

పలుమార్లు ఉన్నత అధికారులకు అర్జీలు పెట్టిన స్పందన లేదు...!

విద్యా కమిటీ చైర్మన్ లు గ్రామస్తులు డిమాండ్...!



**కొయ్యూరు,పెన్ పవర్, జులై 4:**ఆంధ్రప్రదేశ్ లోని మారుమూల గ్రామాల్లో విద్యా వసతుల పరిస్థితి దారుణంగా మారింది. కొయ్యూరు మండలంలోని బూదరాళ్ల పంచాయితీ పరిధిలో ఉన్న గొర్రెలమెట్ట ప్రాథమిక పాఠశాల దీనికి తీవ్ర ఉదాహరణ. వేసవి కాలంలో కురిసిన అకాల వర్షాలకు పాఠశాల భవనం రేకులు గాలికి ఊడిపోయి పూర్తిగా ధ్వంస అయ్యింది . భద్రతా దృష్ట్యా ప్రస్తుతం 1 కిలోమీటరు దూరంలో ఉన్న చర్చిలో విద్యార్థులకు విద్యబోధన కొనసాగుతోంది.

సుమారు 35 మందివిద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు మరమ్మత్తుల నిధుల కోసం స్థానికులు పలుమార్లు విజ్ఞప్తి చేసినా, ఇప్పటికీ అధికారుల నుంచి స్పందన లేకపోవడం ఆవేదన కలిగిస్తోంది. "మీ కోసం" కార్యక్రమంలో ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు కార్యాచరణ చేపట్టలేదు.

పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పాంగి అప్పారావు, వణిజలు మాట్లాడుతూ... "ఇది ఏకైక పాఠశాల. పిల్లలు వర్షం, ఎండ తాళలేక చదువు మానేస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామస్థాయిలోనే చొరవ తీసుకోవాల్సిన అవసరం వస్తుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో పోకలపాలెం, గోధుమలంక, బాలరేవుల వంటి గ్రామాల్లోనూ ఇదే విధంగా పాఠశాల భవనాలు శిథిలమైపోయాయని, ఫిర్యాదులు చేసినా సంబంధిత శాఖల నుండి స్పందన లేకపోయిందని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో "మీ కోసం" వంటి ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నమ్మకం దిగజారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రజల డిమాండ్:**

గొర్రెలమెట్ట ఎంపీపీ పాఠశాలకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని లేదా కొత్త తరగతి గది మంజూరు చేయాలని గ్రామ పెద్దలు పాంగి సత్తిబాబు, గెమ్మెలి మనోజ్ కుమార్, చిట్టిబాబు, సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సంజీవ్‌లు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# ఘనంగా అల్లూరి 128వ జయంతి వేడుకలు






**గొలుగొండ, పెన్ పవర్ (జులై 04)** :గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని ఆడంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహీన్ సిన్హా తదితరులు హాజరయ్యారు. అల్లూరి సీతారామరాజు మరియు మల్లుదొర స్మారక సమాధులకు ఘనంగా నివాళులర్పించిన అనంతరం, విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం జరిగిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ గెజిట్ జారీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. అల్లూరి పార్కును పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రికి కోరామన్నారు. పార్కు అభివృద్ధికి గతంలో మాజీ ఎంపీ మేరీ విజయ్ కుమారి నాంది పలికినట్టు గుర్తు చేశారు. అప్పట్లో రూ.20 లక్షలతో అభివృద్ధి చేసినా, తర్వాత గత ప్రభుత్వ హామీల నిధులు అందలేదన్నారు. దాతల సహకారంతో ఇప్పటివరకు అభివృద్ధి చేశామని, ఈ దఫా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మస్తాన్‌రావు యాదవ్ రూ.10 లక్షలు, లోక్‌సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు రూ.10 లక్షలు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ రూ.30 లక్షలు పార్క్ అభివృద్ధికి నిధులు ప్రకటించడంతో వారికి స్పీకర్ కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా, ప్రొజెక్టర్ రూమ్ శిథిలమైన స్లాబ్ మరమ్మతులు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వారికి అధికారికంగా ఇప్పటివరకు జీతభత్యాలు లేవని దాతల సహకారంతోటే వారికి జీతాలు అందిస్తున్నట్లు తెలిపారు. వారికి పర్యటకశాఖ తరుపున జీతాలు అందేలా చూడాలని స్పీకర్ కోరారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ, పార్కు అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు సమీకరించి సహాయం చేస్తానని తెలిపారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, అల్లూరి పోరాటం యువతకు స్ఫూర్తిగా నిలవాలని, పార్కు అభివృద్ధికి తన వంతుగా ఇచ్చిన రూ.10 లక్షలు బాధ్యతగా వినియోగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ అల్లూరి బ్రిటిష్ అధికారులకు ఎదిరించిన మహోన్నత యోధుడని పేర్కొన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. హోం మినిస్టర్ వంగలపూడి అనిత మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తిని యువతకు చేరవేయాల్సిన బాధ్యత మనందరిదన్నరు. గంజాయి వినియోగాన్ని ప్రోత్సహించేవారికి పథకాలు నిరాకరించే అంశం పరిశీలనలో ఉందన్నారు. పార్కు అభివృద్ధికి తన నిధుల నుంచి రూ.5 లక్షలు ప్రకటించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, అల్లూరి రియల్ హీరోగా యువతకు ఆదర్శమని, స్పీకర్ అయ్యన్న నాయకత్వంలో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తున్నదన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అల్లూరి జీవితం పాలకులకు మార్గదర్శకమని, ఆయన పోరాట ప్రదేశాన్ని స్మారకంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. జిల్లా పర్యాటక ప్రాంతాలను కలుపుతూ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అల్లూరి జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, సర్పంచ్ లోచల సుజాత, టిడిపి మండల అధ్యక్షులు అడిగర్ల నానిబాబు, మాజీ జెడ్పిటిసి వేణు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలింది మూడు రోజులే
# పనులు పూర్తయ్యేనా,,!




సింహాచలం గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు నత్తనడకన సాగుతున్నాయి






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 4:** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ గిరి ప్రదక్షణ ఈ నెల 9న ప్రారంభం కానుంది.ఈ గిరి ప్రదక్షిణలో లక్షలాది భక్తులు రాష్ట్ర నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొంటారు. 32 కిలోమీటర్ల కాలినడకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్తున్నప్పటికీ ఇంకా మూడు రోజుల కాలవ్యవధి ఉండడంతో ఏర్పాట్లు ప్రశ్నార్ధకంగా మారాయి.వాటికి కారణాలు ఏమైనప్పటికీ భక్తులకు సౌకర్యాలు కల్పించడం విషయంలో అధికారులు ఇంకా ముందస్తు చర్యలు చేపట్టినట్లయితే బాగుంటుందని భక్తులు వారి అభిప్రాయాలను తెలిపారు. ఇదిలా ఉండగా అధికారులు132 త్రాగునీటి పాయింట్లు,400 మరుగుదొడ్లు 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని,జీవీఎంసీ కమిషనర్ గిరి ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించారు. అధికారులు ఏర్పాట్లపై సమీక్షించారు.ఒక ప్రక్క జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ప్రభుత్వ కల్పించే సౌకర్యాలతో పాటు స్థానికంగా స్థానిక సంఘాలు పలు ఆలయాల భక్తులు.భక్తులకు సౌకర్యం కల్పిస్తూ ఉంటారు ప్రధానంగా ఉచిత ఫలహారాలు ఆహార పదార్థాలు అందజేస్తూ భక్తులు తమ వంతు సహాయ సహకారాలు భక్తులకు అందజేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలకు రాష్ట్ర నలుమూలల నుండి స్వచ్ఛందంగా తరలి రావడం గమనార్హం రెండు రోజులు ముందుగానే వారి ఏర్పాట్లును చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు కూడా చొరవ తీసుకొని కనీస ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.ఇటు పోలీసు యంత్రాంగం ప్రజా ఆరోగ్య శాఖ అధికారులకు విధివిధానాలను తెలియపరుస్తున్నారు. జరుగుతున్న ఏర్పాట్లు వేగవంతం చేయాలని భక్తులు కోరుతున్నారు.




## సార్వత్రిక విద్యా పీఠం దూర విద్యా విధానం కరపత్రాన్ని విడుదల చేసిన జిల్లా కలెక్టర్







- **చదువు మళ్ళీ కొనసాగిద్దాం బంగారు భవితను నిర్మించుకుందాం**
- **జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి, పెన్ పవర్,జూలై 04**:చదువు మళ్ళీ కొనసాగిద్దాం.. బంగారు భవితను నిర్మించుకుందాం, సార్వత్రిక విద్యా పీఠం దూర విద్యా విధానం కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ విడుదల చేశారు.శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం 2025 – 2026 సంవత్సరానికి గాను చదువు మళ్ళీ కొనసాగిద్దాం... బంగారు భవితను నిర్మించుకుందాం, పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశలకు సంబంధిత మార్గదర్శకాలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. పదవతరగతికి 14 సంవత్సరాలు నిండి చదవగలిగిన మరియు వ్రాయగలిగిన పరిజ్ఞానం కలవారు అందరూ అర్హులే, పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి మరియు బడి మధ్యలో మానివేసి 14 సం.లు నిండినవారికి పదవ తరగతి చదువుకునే సువర్ణ అవకాశం. అలాగే ఇంటర్మీడియట్ కి 15 సంవత్సరాలు నిండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం. ఇంటర్మీడియట్ మానివేసిన వారికి, ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉంది.ఇంటర్నెట్, ఏపీ ఆన్లైన్, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ప్రవేశం పొందవచ్చు.ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, సహాయ కలెక్టర్ కె.చిరంజీవి నాగ వెంకట సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత,జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ, పరీక్షల సహాయ కమిషనర్ శశి కుమార్ ఉన్నారు.

## విద్యార్యులకు వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన. కార్యక్రమం.

**గుమ్మలక్ష్మీపురం జులై 04, పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం, దొరజమ్మ గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో చదువు చున్న విద్యార్థులకు,భద్రగిరి సి.హెచ్. సి హెల్త్ కౌన్సిలర్,పి.ప్రమీల, పాఠశాల హెడ్ మాస్టర్ ఏ.గోవిందరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వ్యక్తిగత పరిశు భ్రత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్బంగా విద్యార్థుల కు వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతల గూర్చి,పరిసరాల పరిశుభ్రత గూర్చి సూచించటం జరిగింది. అంతే కాకుండా ప్రస్తుతం సీజనల్ లో ఎక్కువ మలేరియా జ్వరాల సంఖ్య పెరుగుతున్న కారణంగా విద్యార్థులంతా వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు,పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని



చెప్పేరు.అలాగే చెడు అలవాట్లకు గురవకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు :-ఆరిక. గోవిందరావు,వార్డెన్:-నిమ్మక. వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ సామర్లకోట...

**క్రికెట్ పోటీల విజేతలకు మంత్రులచే బహుమతులు అందజేత ...**

**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 4:** అల్లూరి జిల్లా కొయ్యూరు లో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర మంత్రులు, శాసన సభ స్పీకర్, ఎం పి లు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేసారు.ఈ మేరకు అల్లూరి జయంతి పురస్కరించుకుని కృష్ణాదేవిపేట లో శుక్రవారం నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనితా కొల్లు రవీంద్ర, మంత్రి , కందుల దుర్గేష్ ఎం పి లు సి ఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజ్యకృష్ణన్, ఎస్. పి. తూహిన్ సిన్హా, రాష్ట్ర మాజీ జీసిసి ఛైర్మెన్ ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రథమ స్థానం విజేతకు 50వేలు ద్వితీయ శ్రేణి విజేత కు 30వేల నగదు బహుమతి గా అందజేశారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ జ్ఞాపకార్థం గా నిర్వహించిన ఈ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 42 టీములు పాల్గొన్నట్లు అల్లూరి యూత్ క్రికెట్ కొచ్ అంబటి నూకరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్లూరి స్ఫూర్తి యువతకు మార్గదర్శకం..






## జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జులై 4 :** అల్లూరి సీతారామరాజు త్యాగం, పోరాట పటిమ నేటి యువతకు మార్గదర్శకమని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్థంగా పోరాడిన గొప్ప సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన చూపిన వీరత్వం, త్యాగం అందరికీ ఆదర్శమని ప్రసంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హిమలత, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హేతుపద్దీకరణ పదోన్నతులు బదిలీలు పాఠశాల వర్గీకరణ తప్పుల తడకలు..

- ఏపిటిఎఫ్ పార్వతీపురం మరియు విజయనగరం జిల్లాల గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడు ఆరోపణ...



**కురుపాం, పెన్ పవర్, జులై -04.** స్థానిక శివన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించిన జోగినాయుడు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలను 9 రకాలుగా వర్గీకరించడం విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకము, అంతేకాకుండా కొత్తగా సృష్టించబడిన 4693 పీ.స్ హెడ్మాస్టర్ పోస్టులలో 30% డిఎస్సీకి 70% పదోన్నతుల ద్వారా నింపాలి. ఆ సర్వీసు నిబంధనను పాటించకపోవడం వలన 1998 డీఎస్సీ 2000 డీఎస్సీ ల ద్వారా నియమించబడినవీ ఎస్జీటీలకు పదోన్నత లేకపోవడం వలన వారికి తీవ్రంగా నష్టం జరిగింది. వారికి పదోన్నతులు ఇచ్చే మాటు%శీ%టే సెకండరీ గ్రేడ్ టీచర్లు ముఖ్యంగా మహిళలు గుమ్మ లక్ష్మీపురం, కురుపాం, సాలూరు మరియు కొమరాడ మండలాల్లోని కొండలు పట్టేవారు కాదు.

ఈ వేలాది పిఎస్ హెడ్మాస్టర్ పోస్టులను వివిధ సబ్జెక్టులకు చెందిన స్కూల్ అసిస్టెంట్ల ద్వారా నింపడం ఘోరమైన తప్పిదమని ఆయన ఆరోపించారు.

ఇది ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకము, అంతేకాకుండా బదిలీల్లో కూడా క్లస్టర్ వేకెన్సీ లను ముందుగానే ప్రకటించకపోవడం వలన చాలామంది సీనియర్లు నష్టపోయారు, బదిలీ సీనియారిటీ జాబితాలో ముందున్న వారికి మరియు బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులకు బదిలీల అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ యంత్రాంగం దాటవేసింది, మొత్తము ఈ తప్పుదాలను అన్నిటిని సరి చేయకపోతే రాష్ట్ర విద్యాశాఖ యంత్రాంగం న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకుంటుందని ఆయన హెచ్చరించారు.

అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలను తొమ్మిది రకాలుగా ముక్కలు చేయటం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించేందుకు విముఖత చూపడం కూడా చాలా ప్రమాదానికి దారితీస్తుంది. వేలాది సంఖ్యలో ఉపాధ్యాయులు హేతుబద్దీకరణకు గురవుతారు.

దీనివలన ఉపాధ్యాయ పోస్టులు వేలాదిగ గల్లంతవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా అల్లూరి జయంతి నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఈరోజు విఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ మరియు ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ శాసనాన్ని వ్యతిరేకించి ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు ఆశయాలను అందరూ అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన పోరాటం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి వైసీపీ మాజీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, దామనపల్లి సర్పంచ్, అల్లూరి జిల్లా వైసీపీ కోశాధికారి కుందేరి రామకృష్ణ,వైస్ ఎంపీపీ లోత దేముడు, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్,పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వసుపరి తిమోతి, మైనారిటీ వింగ్ మజీద్,కో ఆప్షన్ సభ్యులు దావీదు, వైసీపీ సీనియర్ నాయకులు పిండి రామకృష్ణ, వంతల చంటిబాబు,పాతూని లక్ష్మణ్, బొబ్బిలి వెంకట్రావు, కాకరి కేశవ్, దేశగిరి శంకర్, కంకిపాటి శ్రీరాములు, వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు, అరికట అంజి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు..



**గుమ్మలక్ష్మీపురం జులై 04 పెన్ పవర్.** మండలకేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు నిర్వహించిన ట్రైబల్ రైట్స్ ఫోరం(టిఆర్ఎఫ్) నాయకులు.

ఈ సందర్భంగా ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రొబ్బాలోవరాజు మాట్లాడుతూ. అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వాళ్లతో పోరాటం చేసి ఆదివాసీలందరినీ ఐక్యమత్యంగా ఒకటిగా చేస్తూ బ్రిటిష్ వాళ్ళతో పోరాటం చేసిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు అని గుర్తు చేసుకొన్నారు. ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మన హక్కులు చట్టాల్ని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరికి కూడా తెలియజేయాలని అల్లూరి సీతారామరాజు లాంటి పోరాటమాస్ఫూర్తి ప్రతి ఒక్కరీలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ యువతీ యువకులందరూ కూడా చెడు వ్యసనాలకు బానిసవకుండా ప్రతి ఒక్కరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి స్థానికంగా ఉన్న ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాతవరం లో ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు....







- అల్లూరి దేశభక్తి,ధైర్యాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలి.....
- వైసీపీ సీనియర్ నేత పైల పోతురాజు......

**నాతవరం పెన్ పవర్ (జూన్ 04):** భారతదేశంలో బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజుని వైసీపీ సీనియర్ నేత,రాష్ట్ర పామ్ ఆయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ బ్రిటీసర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజుని, భారత స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు,అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజుని ఆయన కొనియాడారు. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అన్యాయం, దోపిడికి వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత స్వతంత్ర పోరాటంలో గర్వించదగ్గ అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి,ధైర్యాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాబట్టి అటువంటి మహనీయుడైన అల్లూరి సీతారామరాజును మనందరం స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,జడ్పిటిసి కాపారపు అప్పలనరస,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు,నేతల విజయకుమార్,సర్పంచ్ గొల్లగాని రాణి,ఎంఈఓ కామరెడ్డి వరహాలు బాబు, స్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను,వైస్ చైర్మన్ కరక నవత, వర్తక సంఘం అధ్యక్షులు తూతిక నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ శ్రీను,టిడిపి యువ నాయకులు చింతకాయల శ్రీను,శెట్టి లచ్చబాబు,సీతారాం, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,స్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంగా కళాశాల ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. టి.ఎన్. రసూల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ టి.ఎన్. రసూల్ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల అధ్యాయమని, ఆయన సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, బెంగాల్ విప్లవకారుల నుండి అల్లూరి ప్రేరణ పొందారని, బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని అన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి. గౌరీ శంకర్ మాట్లాడుతూ, అల్లూరి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసేందుకు చేసిన కృషి మరువలేనిదని, గిరిజనుల అటవీ హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల సారధ్యంలో అల్లూరి జయంతి వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4:** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. కూటమి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన త్యాగాలను గుర్తు చేస్తూ, నేతలు మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం గిరిజన ప్రాంతాల్లో చెరగని ముద్ర వేసిందని వారు వ్యాఖ్యానించారు. “అల్లూరి ఒక వ్యక్తి కాదు, అది ఒక సమూహశక్తి. ఆయన స్ఫూర్తితో నేడు కూడా మన్య ప్రాంతాల్లో ఎన్నో ఉద్యమాలు కొనసాగుతున్నాయి,” అని నాయకులు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిగా, గిరిజనుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడిగా గుర్తించారు. ఆయన పేరుమీద ఏర్పాటు చేయబడిన జిల్లా గిరిజన ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్, టిడిపి నాయకుడు ముక్కలి మహేష్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి, జనసేన వైస్ ప్రెసిడెంట్ బత్తుల సిద్ధార్థ్ మార్క్, రీమల పాల్, లకే రాము, ఎం. రామ్ కిరణ్ కుమార్, బి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు స్వీట్స్, పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది.

## 75 వ వార్డులో ఘనంగా సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమం



**గాజువాక పెన్ పవర్, జూలై 04:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం 75వ వార్డ్ లో ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 75 వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా ప్రజల వద్దకు పార్టీ అందించే సంక్షేమ కార్యక్రమాలు చేరుతున్నాయా, ఏ విధమైన సందేహాలు ఉన్నా వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో స్పందన తెలుసుకోవడానికి, రానున్న కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టనున్నారని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, 11440 కోట్లు కేంద్రం నుండి ,రాష్ట్రం నుంచి 2400 కోట్లు, మైన్స్, నీటి సరఫరా అన్ని సౌకర్యాలు కల్పించి త్వరలోనే నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్ ని లాభాల్లోకి వచ్చేటట్లు కృషి చేస్తున్నారని, ఆర్ నెంబర్ కలిగిన నిర్వాసితులకు ఉపాధికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని మిగిలి ఉన్న నిర్వాసిత సోదరులకు వంద శాతం ఉపాధి దొరికేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియోజవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని తెలిపారని వార్డ్ అధ్యక్షుడు నమ్మి అప్పారావు ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, వార్డు క్లస్టర్ ఇంచార్జి అండిబోయిన అప్పారావు, వార్డ్ నాయకులు నంబారు కనకరాజు, తోకాడ అప్పారావు, ఉరుకూటి అప్పారావు, సీరా వెంకట్రావు, ఉరుకూటి అప్పలరాజు, నంబారు సింహాద్రి , నక్క గంగరాజు, మొల్లి అప్పలనాయుడు, మొల్లి రమణ, కనితి సన్యాసమ్మ, పెద్దాడ సరోజిని, దొమ్మేటి సోమనాయుడు, కాకినాడ రాజు తదితరులు పాల్గొన్నారు.ం

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన - గాజువాక టిడిపి శ్రేణులు




**గాజువాక పెన్ పవర్, జూలై 04:** పారిశ్రామిక ప్రాంతం గాజువాక టిడిపి కార్యాలయంలో గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాస్య సుంకాల నుంచి భారతదేశ పౌరులను విముక్తి కలిగించడానికి సాయుధ పోరాటమే శరణ్యమని నమ్మి గిరిజనులను చైతన్యపరచి వారిలో స్వాతంత్ర పోరాట కాంక్షను రగిలించి స్వతంత్ర ఉద్యమాన్ని నడిపిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ముఖ్యంగా నేటి యువత వారి ఆశయ సాధనలో కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ పరిశీలకులు ఎంవీఎస్ చౌదరి గాజువాక నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గుర్రం నూకరాజు , జాజుల గంగరాజు, దాట్ల శ్రీనివాసరాజు, తాతారావు తదితరులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు





**దుంబ్రిగుడ, పెన్ పవర్,జూలై 4:** అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా స్థానిక అల్లూరీ యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూర్య ప్రకాష్,నవసూర్య ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్న తుడుము సుబ్బారావు,స్వామిలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అతి చిన్న వయసులోనే రెండు సంవత్సరాములు తెల్లదొరాలను బ్రిటిష్ వాళ్లకు గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ వీరుడు గిరిజన మన్య ప్రాంతంలో విప్లవ సైన్యాన్ని ఏర్పాటుచేసిన పోరాటయోధుడు పోరాటాలకు నిరంతర స్పూర్తి అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. గిరిజన హక్కులు చట్టాలు రక్షించుకోవాలంటే అల్లూరి స్ఫూర్తితో పోరాటాలను గిరిజన యువత మహనీయుడి ఆశయాల సాధన కోసం మనమందరం కృషీ చేయాలని అన్నారు. అనంతరం స్థానిక పి హెచ్ సీ రోగులకు వైద్యాధికారి రాంబాబు చేతులు మీదుగా,పాలు,పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింహాద్రి, అల్లూరి యూత్ సభ్యులు బాలరాజు,సురేంద్ర ఉదయ్,కిరణ్, అరుణ్ రాజు, తదితరులు పాల్గొనారు.

## “కొయ్యూరు” లో ఘనంగా అల్లూరి 128 వ జయంతి వేడుకలు...



**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 4 :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని మంప, రాజేంద్రపాలెం, మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ సభలు విప్లవ గీతాలతో కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనలో గిరిజన హక్కుల కోసం పోరాడి గొప్ప యోధుడని అంతేకాకుండా గిరిజన హృదయాల్లో స్వాతంత్ర కాంక్షను నింపారని ఆయన త్యాగం యువతకు ఆదర్శం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్, సిపిఎం నేత సూరిబాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, సాగిన సంజీవ్, బాచి, ఖాన్, మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు, కొయ్యూరు ఎంపీడీవో ప్రసాద్ రావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, మర్రిపాలెం మహిళ డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొని 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నర్సీపట్నంలో అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ





**నర్సీపట్నం, పెన్ పవర్ ( జులై 04) :**బ్రిటిష్ సేనలను గడగడలాడించిన మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని నర్సీపట్నంలో 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ విజయ్ కృష్ణన్ లు ఆవిష్కరించారు. పెదబొడ్డేపల్లి వంతెన వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగింది. క్షత్రియ సేవా సంఘం తరుపున కృష్ణాపేలస్ అధినేత బంగార్రాజు మంత్రులకు ఘనస్వాగతం పలికారు. క్షత్రియ సంఘం సభ్యులు విగ్రహం ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతంలో పార్కు సుందరీకరణకు 25 లక్షలు ఖర్చు చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అల్లూరి విగ్రహం ముందు వాటర్ ఫౌంటెన్ ను, విగ్రహం వెనుక భాగంలో 50 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేస్తామన్నారు. నేటి నుంచి ఈ ప్రాంతాన్ని అల్లూరి సీతారామరాజు సెంటర్ గా పిలుచుకోవాలని స్థానికులకు పిలుపునిచ్చారు. పోస్టల్ అడ్రస్ లో కూడా అలాగే రాయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సేవా సంఘం ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, కృష్ణా ప్యాలెస్ అధినేత బంగార్రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సాగి చంటిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరునికి ఘన నివాళి

### కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 4:**మన్యం వీరుడు స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా 13 వ వార్డు రామకృష్ణాపురం గ్రామంలో ఉన్న మన్యం వీరుని విగ్రహానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ గ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారిక జక్కన్న,కొండపల్లి పైడ్రాజు, నేతల త్రినాధ్ గుంజ శీను, ఎస్.కె నూరి,లక్ష్మణరావు, ప్రకాష్,శ్రీను. రమణమూర్తి,శీనుసూర్యనారాయణ



## సీలేరు రిజర్వాయర్‌లో సీ-ప్లేన్ సేవలకు ప్రభుత్వం ఆమోదం

తహసీల్దార్ టి.రామకృష్ణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4:**సీలేరు రిజర్వాయర్‌లో సీ-ప్లేన్ సేవలను ప్రారంభించేందుకు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని గూడెం కొత్తవీధి తహశీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తహశీల్దార్ ఆధ్వర్యంలో జెన్ కో అధికారులతో కలిసి సీలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రాజెక్ట్ ప్రదేశాన్ని సందర్శించి, సీ-ప్లేన్ సేవల అమలు విధానంపై చర్చించారు. ఇది ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతోందని, టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తుందని తహశీల్దార్ అన్నారు. అనంతరం తహశీల్దార్ టి. రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై, పాఠాలు బోధించి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీను, వీఆర్ఓ స్వరూప్, గ్రామ సర్వేయర్లు సతీష్, రింకు ప్రశాంత్, జెన్ కో అధికారులు పాల్గొన్నారు.

## జీ.కె. వీధి పంచాయతీలో శానిటేషన్, హెూటళ్ల పరిశీలన



**గూడెం కొత్తవీటి,పెన్ పవర్,జూలై 4:**గూడెం కొత్తవీటి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో మహేష్, పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ ఆధ్వర్యంలో జీకే వీధి పంచాయతీలో శుక్రవారం శానిటేషన్ జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామంలో పరిశుభ్రతా నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికార బృందం ఐవిఆర్ఎస్ సర్వేకు సంబంధించిన అవగాహనను ప్రజలకు కల్పించింది. ప్రజల అభిప్రాయాలు సక్రమంగా నమోదు అయ్యేలా ఐవిఆర్ఎస్ సర్వేలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే విధంగా జి.కె. వీధిలో గల టిఫిన్, భోజన హెూటళ్లను పరిశీలించారు. వంటశాలలు, వాడే పాత్రలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని హెూటల్ యజమానులకు సూచనలు చేశారు. హెూటళ్లలో తినే వ్యక్తులకు త్రాగటానికి వేడి నీరు ఇవ్వాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.



## 71,72 వార్డుల్లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**గాజువాక:పెన్ పవర్, జూలై 04:** అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు గాజువాక శ్రీనగర్ జంక్షన్లో ఆర్టీసీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైయస్సార్ సిపి పార్టీ 72 వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్, 71 వార్డు వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస్ రాజు, గాజువాక నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కృష్ణంరాజు పాల్గొని మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వైయస్సార్ సిపి పార్టీ 72 వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూమన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడని, ఆయన ఆంధ్రుడు అయినందుకు మనమందరం ఎంతో గర్వపడాలని,ఆ రోజుల్లో ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు బ్రిటిష్ వారి దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యారన్నారు. గిరిజనుల శ్రమ, ఆస్తి దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా ఉండేదని తెలిపారు. ఈ కారణంగా మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేదని చెప్పారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చుడానికి, బ్రిటిష్ వారి దోపిడీని ఎదుర్కోవడానికి సీతారామరాజు గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేశారన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనులను సమీకరించి వారి దురలవాట్లను దూరం చేసి, యుద్ధ విద్యలు, గెరిల్లా యుద్ధ పద్ధతులు నేర్పి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడినట్లు వివరించారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని యువత పుణికి పుచ్చుకొని ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

71 వార్డు వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తన స్వాతంత్ర పోరాటాలతో మన్యానికి వన్నె తెచ్చారన్నారు. ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొని నిలబడే అలాంటి మహనీయుని స్మరించుకోవడం స్ఫూర్తి దాయకమన్నారు. సమాజంలోని పెద్దలను గౌరవించడం, ఆ సమాజానికే గౌరవాన్ని తెస్తుందన్నారు. అల్లూరి సీతారామరాజు సామాజిక, పరిపాలన వ్యవస్థలపై పోరాడినట్లు, పేదరికం, నిరక్షరాస్యత, దురాలవాట్లను పోగొట్టడానికి ఆయన యుద్ధం చేశారన్నారు. ఆయన మార్గంలో మనమందరం నడిస్తే, సమాజానికి మంచి జరుగుతుందని వివరించారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**గుమ్మలక్ష్మీపురం జులై 04.పెన్ పవర్.**ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొండపల్లి శ్రీనివాసరావుతో కలిసి ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులు మీద చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, చైర్మన్లు,కలెక్టర్లు,అంబేద్కర్. శ్యాం ప్రసాద్, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం





**చింతపల్లి, పెన్ పవర్,జులై 4:**స్వర్గీయ వంగవీటి మోహనరంగా యొక్క 78వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఫస్ట్ బ్లడ్ బ్యాంక్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గాజుల శ్రీను, జనసేన పార్టీ నాయకులు సుర్ల వీరేంద్ర కుమార్, పెద్దలు పసుపులేటి వినాయకరావు,మోసాద రాము, పైలా శ్రీనివాసరావు, తరుణ్, ఇంటి చిన్న,గడ్డం నాని, బండారు నాయుడు, బోనంగి చిన్నయ్య( సిపిఎం జిల్లా నాయకులు) పాంగి ధనుంజయ్( సిపిఎం మండల కార్యదర్శి) తాడి రమణ, సాగిన చిరంజీవి, జోగి తదితరులు ఈ రక్తదాన శిబిరానికి మద్దతుగా పాల్గొన్నారు. సమాజ సేవలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. వంగవీటి మోహనరంగా యొక్క సేవా గాథలకు ఇది ఒక నివాళిగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

## మన్యం వీరుడు నేటి యువత కు ఆదర్శం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 4 :**మన్యం వీరుడు, విప్లవ కారుడు అల్లూరి సీతారామరాజు నేటి యువత కు ఆదర్శమని విఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం. వి. ప్రణవ్ గోపాల్ గారు అన్నారు. అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా విఎమ్ఆర్డిఏ కార్యాల యం లో చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ కమిషనర్ కేస్. విశ్వనాథన్., జాయింట్ కమిషనర్ కె రమేష్ , కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ %ఖూూ% మాట్లాడుతూ బ్రిటిష్ వారు మన్యం లో గిరిజ నులను రెవెన్యూ యాక్ట్, రెంట్ యాక్ట్ ల ద్వారా వారియొక్క ఆస్తులను కొల్లగొడుతుంటే వారికి అండగా బ్రిటిష్ వారికి ఎదురొడ్డి నిలచి తొట్టతొలుత స్వాత్రంతోద్యమనికి తెరతీసిన మహనీయుడని కొనియాడారు.తదుపరి చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు కు భారత స్వాతంత్ర్య ఉద్య మంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నా రు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గిరి జనులను సమీకరించి, సాయుధ పోరాటం చేశారన్నారు. నిరక్షరాస్యులైన గిరిజనులను ఐక్యం చేసి, పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రా జ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అల్లూరి సీతా రామరాజు అని కొనియాడారు.ఆయన త్యాగం, ధైర్యం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందన్నారు. ఆయన జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విఎమ్ఆర్డిఏ ప్రధాన ఇంజనీ ర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్ బలరామరాజు,ఉన్నతాధికారులు, ఉద్యో గులు, సిబ్బంది పాల్గొన్నారు

## జనార్యంలోకి కొండచిలువ పట్టుకొని తీసుకువెళ్లిన అటవీశాఖ సిబ్బంది



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 4:**13 వ వార్డు ఆరిలోవ కాలనీ ఆఖరి బస్ స్టాప్ సమీపంలో శుక్రవారం సమీప కొండలపై నుండి భారీ కొండచిలువ రోడ్లపైకి రావడం గమనించిన గమనించిన ప్రజలు భయభ్రాంతులైనారు. అది గమనించిన టిడిపి నాయకులు కెల్లా సత్యనారాయణ ఫారెస్ట్ అధికారులకు ఫోన్ చేయడంతో సిబ్బంది వచ్చి భారీ కొండచిలువను బంధించి తీసుకుని వెళ్లారు. పట్టుకున్న కొండచిలువను కంబాలకొండ అడవి ప్రాంతంలో వదిలిపెడతామని వారు తెలియజేశారు

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

- ముఖ్య అతిథిలు గా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



**గాజువాక పెన్ పవర్, జూలై 04** మహా విశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డు పరిధి లక్ష్మీపురం కాలనీలో విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొని ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి. సుబ్బరాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ఏ. సూర్యనారాయణ, బిల్డర్ రాజు, సుబ్బరాజు, కొవ్వూరు రామరాజు పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం





**గాజువాక పెన్ పవర్, జూలై 04**
ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే పథకాల కోసం గడపగడపకు వెళ్లి సంక్షేమం కరపత్రాలు పంచి ప్రజలకు తెలియజేసిన: 65వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు వార్డ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు
విశాఖ జిల్లా గాజువాక 65 వార్డ్ వాంబే కాలనీలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు మరియు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస రావు ఆదేశాలు అనుకూలంగా గాజువాక సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ రావు సూచనలతో 65 వార్డు టిడిపి వార్డు అధ్యక్షుడు రట్టివాసు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వార్డులో పార్టీ కార్యకర్తలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 65 వ వార్డ్ టిడిపి వార్డు అధ్యక్షుడు రట్టివాసు పార్టీ కార్యకర్తలతో కలిసి కాలనీ లో ఉన్న ప్రతి గడపగడపకు వెళ్లి వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకొని, ఇప్పటివరకు పార్టీ తీసుకువచ్చే పథకాల గురించి ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రట్టి వాసు, పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎలక్షన్స్ ముందు ప్రజలకు ఇచ్చే హామీలను పూర్తి అయిన సందర్భంగా సూపరి పాలన తొలి అడుగు సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన పథకాల కోసం వివరించామని అన్నారు అలాగే ప్రతి ఒక్కరి దగ్గర మంచి విశేష స్పందన వస్తుందని ఇది మంచి ప్రభుత్వం అని అంటున్నారు అని అని తెలిపారు..

ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ అంగ కృష్ణ. వార్డు ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు. వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ దాట్ల శ్రీనివాసరావు.వార్డ్ ఉపాధ్యక్షుడు పాటిబల్ల శివ శాస్త్రి. వార్డ్ అడ్వైజర్ సింగంపల్లి దేముడు.వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొయ్య గురుమూర్తి. సెక్రటరీ కనకల త్రినాథ్. తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు సమ్మిడి ఉమ్మ. వార్డ్ మహిళ ఆర్గనైజర్ కొట్టిన శ్రీలక్ష్మి
యూనిట్ ఇంచార్జ్ రేఖ రోషన్. గొల్లపల్లి సత్యనారాయణ.భూత్ ఇన్చార్జులు కే ఎస్ ఎస్ సాధికారలు కార్యకర్తలు మహిళలు , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అల్లూరి సీతారామ రాజు 128 వ జయంతి వేడుకల్లో కె కె రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూలై 04 :**అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద వైసార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు మరి యు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త మొల్లి అప్పారావు , పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ కమిటి అధ్యక్షులు జోజ్న్ వెస్లీ , పేర్ల విజయ చంద్ర, జి.వి.ఎం.సి ఫ్లోర్ల్ లీడార్ బాణాల శ్రీనివాస్ , పార్టీ ముఖ్యనాయుకులు నండిపల్లి కృష్ణ రాజు ద్రోణంరాజు శ్రీ వత్సవ, సతీష్ వర్మ, ఫరూక్ , అల్లం పల్లి రాజ బాబు , కార్పొరేట్లు అనిల్ రాజు , బిపిఎన్ కుమార్ జైన్ , మువ్వల లక్ష్మి సురేష్ , ఎం.డి.షరీఫ్ , అనుబంధం విభాగం అధ్యక్షులు అంబటి శైలేష్, పెడాడ రమణి కుమారి , బొని శివ రామ కృష్ణ , పులగం కొండ రెడ్డి , బొండా ఉమా మహేశ్, పిలా ప్రేమ జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ , మల్లేశ్వరి పార్టీ నాయుకులు శ్రీదేవి వర్మ , సత్యాల సాగరిక , రామ కృష్ణ రెడ్డి , కనక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయాలి



పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 4:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" పేరుతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి ఇచ్చిన తప్పుడు హామీలు, మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో భారీ సమావేశం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురుసాల కన్నబాబు, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డెడ ప్రసాద్, మాజీ శాసన సభ్యుడు, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం కోసం ఇచ్చిన హామీలు ఒక్కటైనా నెరవేరలేదు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబు చేసిన మోసాలను గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం చేరింది. కానీ ఈ ప్రభుత్వం మాత్రం ప్రజలను మోసం చేస్తోంది," అని విమర్శించారు.అలానే, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండల, పంచాయతీ నాయకుడు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు చంద్రబాబు మోసాలను వివరించాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, ఎమ్మెల్సీలు డాక్టర్ కుంభ రవిబాబు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ మంత్రులు పసుపులేటి బాలరాజు, మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,మాజీ ఎంపి గొడ్డేటి మాధవి, మాజీ జీసీసీ చైర్పర్సన్ శోభ స్వాతి రాణి, ఇతర జిల్లా నేతలు, ఎంపీపీలు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలను సందర్శించిన సర్పంచ్.

వై.ఎస్.ఆర్.సి.పి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు బొత్తాడా గౌరీ శంకర్.





**గుమ్మలక్ష్మీపురం జులై 04. పెన్ పవర్.** మండలంలో గల భద్రగిరి జి.టి.డబ్ల్యూ.హెచ్ బాలికల పాఠశాలను సందర్శించిన బొత్తాడా గౌరీ శంకర్.ఈ సందర్భంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,విద్యార్థులతో కలిసి ఆయన జయంతిని స్మరించుకోవడం జరిగింది.అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించి పరిశుభ్రంగా ఉందని ప్రతిరోజు ఇలాగే ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.భోజనశాల,స్టాక్ రూమ్ పరిశీలించారు.విద్యార్థిలతో కలిసి భోజనం చేశారు.రుచిగా ఉందని ఆయన అన్నారు.గౌరీ శంకర్ మాట్లాడుతూ.ప్రస్తుతం ఈ పాఠశాలలో 397 మంది బాలికలు చదువుతున్నారని ముఖ్యంగా మరుగుదొడ్లు,స్నానపు గదులు చాల తక్కువగా ఉన్నాయని దానివల్లన విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.పక్కనే నిర్మాణంలో ఉన్న "నాడు-నేడు" భవనం త్వరితగతిన పూర్తయితే, విద్యార్థులకున్న తాత్కాలిక ఇబ్బందులు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు.ఏఎన్ఎం లకొరత కూడా ఉందని.చాలామంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారని రాత్రి సమయంలో ఇబ్బందులు కలిగితే పట్టించుకునే వారు లేరని ఆయన అన్నారు.ఈ విషయాలపై సంబంధిత అధికారులకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా నా వంతు కృషి చేస్తానని బొత్తాడు గౌరీ శంకర్ అన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

- మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నైపుణ్య శిక్షణ, సేవల విస్తృతిపై ప్రధానంగా దృష్టి
- నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలి
- డీఆర్సీ, దిశా అజెండా అంశాలపై సమీక్షించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 04 :**
నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇటీవల జరిగిన డీఆర్సీ, దిశా సమావేశాల్లో చర్చించిన అంశాల పై కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం వివిధ విభాగాల అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తా వించిన అంశాలపై ఆయా శాఖల ఆధ్వర్యంలో సమీక్షించుకోవాలని, సమస్యలకు త్వరితగిన పరిష్కారాలు చూపాలని సూచించారు. ప్రాథ మిక, ద్వితీయ, సేవా రంగాల్లో ఎంపీ, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు ప్రస్తావించి అంశాలపై చర్య లు తీసుకోవాలని చెప్పారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అధికంగా శ్రమించాలన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలన్నారు. విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నైపుణ్య శిక్షణ, సేవల విస్తృతిపై ప్రధానంగా దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నా రు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టా లని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సమా వేశంలో భాగంగా ఆయా శాఖల పరిధిలో ఇప్ప టి వరకు చేపట్టిన చర్యల గురించి, సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీఆర్సీ, దిశా సమావేశాలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్టులను వారం రోజుల్లో అందజేయాలని అధికారులను ఆదేశించారు.
జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, జడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, ఆర్డీవో లు, ఎస్.డి.సి.లు, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో స్టేట్ మొదటి ర్యాంకు

- అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు విద్యార్థినీ జి మాధురి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 04.** ఇటీవల విడుదలైన పీజీ హిందీ ప్రవేశ పరీక్షల ఫలితాలలో అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రానికి చెందిన గంపరాయి మాధురి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటింది. మాధురి హిందీ పీజీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏపీలో మొదటి ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తమ కుమార్తె మాధురి ఎంతవరకైనా చదివించడానికి సిద్ధంగా ఉన్నట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంతో మండల, జిల్లా వాసులు పలువురు మాధురిని అభినందించారు.

# బంగారుమెట్ట సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

- సచివాలయం సిబ్బంది ప్రజలకు అందించిన సేవలు అమోఘం.
- బంగారుమెట్ట పంచాయతీ సర్పంచ్ వి రత్న, ఎంపిటిసి కొండమ్మ





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 04.** మండలంలో గల బంగారుమెట్ట గ్రామ సచివాలయంలో గత 5ఏళ్లుగా విధులు నిర్వహించి బదిలీపై వేరే మండలాలకు వెళుతున్న గ్రామసచివాలయ సిబ్బందికి పంచాయతీ సర్పంచ్ వీ రత్న, ఎంపిటిసి చెండా కొండమ్మ ఘనంగా దుస్సాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా బంగారమెట్ట గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించి పంచాయతీ ప్రజలకు మంచి సేవలు అందించారని, సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. బదిలీపై వెళ్తున్న వేరే ప్రాంతాలకు సైతం ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు వి మోహన్ రావు, చెండా జగన్నాథం, సోమన్న, కూటమి నేతలు పి కామేశ్వరరావు బాబుజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే కూటమి ప్రభుత్వం

- భీమిలి ఎమ్మెల్యే గంటా



**భిమిలి, పెన్ పవర్, జులై 04** :ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సర్వతోముఖా భివృద్ధి చెందుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర దేశిపాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందని.. ఆ అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని పేదరికం లేని సమాజం కోసం కలలు కంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 పేరు తో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టార న్నారు. మద్య నిషేధం. పెన్షన్. అమ్మ ఒడి పథ కాల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. విధ్వంసం, అరాచకాల పునాదులపై వైసీపీ నిర్మాణం జరిగింద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచామని.. టీచర్ల కొరత తీర్చడానికి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామని.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరిం చామని. మహిళలకు గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం. తదితర పథకాలను అందిస్తున్నామ ని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆ ర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పి స్తున్నామని, రైతులకు రూ.20 వేల సాయాన్నివ చ్చే నెల నుంచి అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మొల్లి హేమ లత, గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పా రావు, బోయి రమాదేవి, మొల్లి లక్ష్మణరావు, అప్పలరాజు, ఎం.సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 5.35 కోట్ల వ్యయంతో పిల్లల కోసం ఆట స్థలం






- యోగా ముద్ర విగ్రహాలతో కూడిన నిర్దేశిత ప్రదేశం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 04.** :చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన వి.ఎం.ర్.డి ఎ అథారిటీ సమావేశంలో పలు కీలక అభివృద్ధి అంశాలపై క్షుణ్ణంగా చర్చించి ఆమోద ముద్ర వేసారు. వాటిలో ముఖ్యమైనవి అనకాపల్లి జిల్లా కొత్తూరు గ్రామం స్ నం 608/ 1పి పరిధిలో ఉన్న సుమారు 5.68 ఎకరాల స్థల విస్తీర్ణంలోరూ 5.35 కోట్ల వ్యయం తో పిల్లల కో సం ఆట స్థలం, యోగా చేసుకొనేందుకు యోగా ముద్ర విగ్రహాలతో కూడిన నిర్దేశిత ప్రదేశం, జిమ్ పరికరాలు, యాంపీథియేటర్, బాస్కెట్ బాల్, బాడ్మింటన్, టెన్నిస్, ఫుట్ బాల్ కోర్టులు, స్కే టింగ్ రింక్ తదితర సదుపాయా లతో వి.ఎం.ర్. డి ఎ సిటీ లెవెల్ పార్క్ నిర్మాణానికి పరిపాల నాపరమైన అనుమతులు మంజూరు వి.ఎం.ర్. డి ఎమరియు జి వి ఎం సి ఉమ్మడిగా చేపట్ట బోయే వేపగుంట %-% పినగాడి అరవై అడుగుల వెడల్పు బృహత్ ప్రణాళిక రహదారి అభివృద్ధి ని మొదటి విడతలో గ్రామీణ ప్రాంతం లోజి వి ఎం సి వి.ఎం.ర్.డి 4.00 కి.మీ పొడవు న రూ 14.80 కోట్ల రూపాయల ఖర్చుతో చేప ట్టేందుకు అర్బన్ ప్రాంతంలో మిగిలిన 3.00 కి.మీ రహదా రిని జి వి ఎం సి చేపట్టేందుకు చెందిన ప్రతిపా దనలకు పరిపాలనా పరమైన అనుమతులను మంజూరు చేయడం , బీచ్ రోడ్లోని పార్కులో రూ 2.50 కోట్ల వ్యయంతో ప్రస్తుతమున్న స్కేటింగ్ రింక్ ప్రక్కనే 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడా పోటీల నిర్వ హణకు, అంతర్జాతీ య పోటీలకు అనువుగా రాష్ట్రం లోనే మొట్ట మొదటి స్కేట్ బోర్డ్ పార్క్ నిర్మాణానికి ప్రతి పాదనలకుఆమోదం మధుర వాడ ఎ స్ 331/1 లో ఉన్న సుమారు 4.07ఎక రాల విస్తీర్ణంలో 50 అంతస్తుల 3.బిహ్కె, 4బిహ్కె ఫ్లాట్స్ మరియు 4బిహ్కె డూప్లెక్స్ లతో కలిగిన 6 టవర్లను క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, పూల్ డెక్, పిల్లల ఆటల ప్రాంగణం, సైకిల్ ట్రాక్, జాగింగ్ ట్రాక్ తదితర అత్యాధునిక వసతులతో జాయింట్ మోడల్/ పి సి పి పద్ధతి లో ఐకానిక్ రెసిడెన్షి యల్ భవనాలను నిర్మించ డానికి అనుమతి. సంస్థకు చెందిన మిథిలాపురి మధురవాడ, మారికవలస, వేపగుంట తది తర ప్రాంతాలలో ఉన్న స్థలాల్లో మధ్యతరగతి కు టుంబాలకు అందుబాటు ధరల్లో 2,బిహ్కె 2.5 బిహ్కె, 3బిహ్కె బహుళ అంతస్తుల అపార్ట్మెం ట్స్ పి సి పి పద్ధతిలో నిర్మాణానికి అనుమతులు మం జూరు చేయడం జరిగిందని చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మరియు మెట్రోపాలిటన్ కమీ షనర్ కెఎస్ విశ్వనాథన్ సంయుక్త ప్రకటన లో తెలియజేశారు.

# వీరవరం పాఠశాలకు ఉపాధ్యాయుని నియమించాలి




- విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!
- పాడేరు అసెంబ్లీ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్ డిమాండ్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4:** విద్యా సంవత్సరం ప్రారంభమైన మూడు వారాలైనప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు పాఠశాలల్లో ఇప్పటికీ ఉపాధ్యాయుల లేమి సమస్య కొనసాగుతోంది. జిల్లాలోని జీకే వీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలో ఉన్న వీరవరం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇప్పటివరకు ఉపాధ్యాయుడు రాకపోవడం బాధాకరం అని వైసీపీ వాణిజ్య విభాగం పాడేరు అసెంబ్లీ అధ్యక్షుడు వనపల రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎడ్యుకేషన్ లీవ్‌పై వెళ్లినందున ప్రస్తుతం పాఠశాలలో ఏ టీచర్ కూడా లేరని చెప్పారు. గత విద్యా సంవత్సరంలో స్థానికుల డిమాండ్ మేరకు అధికారులు డిప్యూటేషన్‌పై ఒక ఉపాధ్యాయుని నియమించారని, అయితే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆయన మళ్లీ తాను ముందుగా విధులు నిర్వహించిన పాఠశాలకు తిరిగి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాలకు వచ్చి విద్యార్థులు ఏం చేయాలో తెలియక కూర్చొని మళ్లీ వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని రాజేష్ తెలిపారు. వీరవరం ఎంపీపీఎస్ పాఠశాలకు తక్షణమే ఉపాధ్యాయుని నియమించాలని, విద్యార్థుల హక్కులను కాపాడే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

# భీమసింగి స్కూల్ భవనం దుస్థితి



- వర్షానికి కారుతున్న పైకప్పు

**చింతపల్లి పెన్ పవర్ జూలై 4:-** చింతపల్లి మండలం భీమసింగి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో, చిన్నారులు ప్రతి వర్షపు చినుకుకు భయంతో వణికిపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో, ఈ పాఠశాల దుస్థితి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భీమసింగి పాఠశాలలో మొత్తం 24 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారు. కానీ, పాఠశాల భవనం పరిస్థితి దారుణంగా ఉంది. కనీసం పిల్లలు కూర్చోవడానికి కూడా సరైన వసతి లేదని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వర్షం పడితే పైకప్పు నుండి ధారాళంగా నీరు కారుతుంది. దీంతో క్లాస్ రూమ్‌లన్నీ చిత్తడిగా మారి, పిల్లలు ఎక్కడ కూర్చోవాలో, ఉపాధ్యాయులు ఎక్కడ పాఠాలు బోధించాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు, భవనంఎప్పుడుకూలిపోతుందోభయంతోచిన్నారులుబిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారే తప్ప, సరైన వాతావరణంలో విద్యనుఅభ్యసించలేక పోతున్నారు. ఇది వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు స్థానిక అధికారులను, ప్రజా ప్రతినిధులను తక్షణమే స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు. నిధుల కొరతతోనో, నిర్లక్ష్యంతోనో పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని వారు కోరుతున్నారు. వేగంగా మరమ్మతు పనులు చేపట్టి, పిల్లలకు సురక్షితమైన, సరైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, భీమసింగి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.



# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన



**గాజువాక పెన్ పవర్, జూలై 04:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగుఅనే కార్యక్రమం 69వ వార్డ్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కరణం ముత్యాల నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా ప్రజల వద్దకు పార్టీ అందించే సంక్షేమ కార్యక్రమాలు చేరుకున్నాయా, ఏ విధమైన సందేహాలు ఉన్నా వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో స్పందన తెలుసుకోవడానికి, రానున్న కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర మహా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టనున్నారని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయ
కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని
గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియోజవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని తెలిపారని కరణం ముత్యాల నాయుడు ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ అలమండ రాజు .ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి గోపాల్ వార్డు క్లస్టర్ ఇంచార్జి అక్కిరెడ్డి శీను మరియు మహిళా కార్యకర్తలు ,పార్టీ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 73వ వార్డులో ఘనంగా అల్లూరి సీతారామరాజు, వంగవీటి రంగా జయంతి వేడుకలు



**గాజువాక పెన్ పవర్, జూలై 04** మహావిశాఖ నగరపాలక సంస్థ73వ వార్డు టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు మరియు మాజీ శాసనసభ్యుడు వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు బలగ బాలు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బలగ బాలు నాయుడు మాట్లాడుతూ భరత మాతనీ బ్రిటిష్ వారి దాస్య శృంఖలాలు నుంచి విముక్తి కల్పించడానికి తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి పోరాడరని ప్రస్తుత యువత అల్లూరి సీతారామరాజు గారి అడుగుజాడల్లో నడవాలని కోరారు..మాజీ శాసనసభ్యుడు వంగవీటి రంగా చిత్రపటానికి పూల మాలలు వేసి వంగవీటి మోహన రంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి బాధితుల పక్షణా పోరాడారన్నారు, ఇరువురి జయంతి సందర్భంగా వార్డు నాయకులు ఇరువురు నాయకులుకు ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు పంచదార్ల ఉగ్రం, పచ్చికోరు అప్పారావు, మొల్లి ప్రకాష్, నర్సింగారావు, పల్లా రమేష్, వార్డు వైస్ ప్రెసిడెంట్ కూరాందాస్ కృష్ణ, బగ్గు రాజారావు, పంపన శ్రీను, లక్ష్మి నారాయణ, కొలగాని శ్రీను, శివ, రాము, రమణ, మహిళ నాయకులు జ్యోతి, రాణి, సత్య ప్రియ, ఈశ్వరి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్నాథుడిని ప్రజల బాగు రాష్ట్రం అభివృద్ధి కోసం కోరుకున్న





## హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 04** :టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వా మి వారి రథయాత్ర మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు జగన్నాథ స్వామి శ్రీ రాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పాం డురంగ స్వామి ఆలయం, పాయకరావుపేట తరపున హెూం శాఖా మంత్రి వంగలపూడి అనిత గారు, ఆలయ ఈఓ దివ్య తేజ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారిని దేవదా య శాఖ జిల్లా సహాయ కమీషనర్ టి అన్న పూర్ణ, ఆలయ ఈఓ టి రాజ గోపాల్ రెడ్డి, అర్చకులు జగన్నాథాచార్యులు, రంగన్నాధచా ర్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, దర్శ నం అనంతరం వేదాశీర్వచనం చేసి ప్రసాదం అందచేశారు. శ్రీరాముని రూపంలో ఉన్న జగ న్నాథుడిని దర్శించుకున్నందుకు చాలా ఆనం దంగా ఉందని, ప్రజల బాగు రాష్ట్రం అభివృద్ధి కోసం కోరుకున్నట్టు అనిత అన్నారు. అనం తరం శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం, రామ తీర్థం సహాయ కమిషనర్ మరియు ఈఓ వై.శ్రీని వాసరావు దంపతులు, సీనియర్ అసిస్టెంట్ డి రామారావు, స్థానాచార్యులు గొడవర్తి నరసిం హాచార్యులు ప్రధానార్చకులు ఖండవిల్లి కిరణ్ కుమార్ గారు రామతీర్థం దేవస్థానం నుండి స్వా మివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మ ధ్యాహ్నం 1200 భక్తులకు అన్న ప్రసాద వితరణ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# చింతపల్లి టిడిపి నాయకులను విస్మరిస్తున్న అధిష్టానం

- టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణ . ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 4:**-చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న మూడు మండలాల టిడిపి సీనియర్ నాయకులను పార్టీ అధిష్టానం విస్మరిస్తుందని మాజీ మండల అధ్యక్షుడుబేరాసత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పదవుల్లో కేవలం జిమాడుగుల, పాడేరు మండలాలకు చెందిన నాయకులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. చింతపల్లి , జికే విధి , కొయ్యూరు మండలాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులను అధిష్టానం పట్టించుకోవడంలేదన్నారు. చింతపల్లి మార్కెట్ కమిటీ ని కూడా నేటి వరకు భర్తీ చేయలేదని, పార్టీ పదవులు సైతం పాడేరు, జి మాడుగుల మండలాలకు చెందినటువంటి నాయకులకు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు. తాజాగానిర్వహిస్తున్నటువంటి గ్రామ కమిటీ ఎన్నికల్లోను మండల పరిశీలకుడు క్షేత్రస్థాయి లో ఎన్నికల నిర్వహించడం లేదన్నారు. గ్రామాలకు రహదారులు లేవని, గ్రామాలకు వెళ్లకుండానే ప్రధాన కేంద్రాల్లో వారికి నచ్చిన వ్యక్తులను గ్రామ కమిటీలుగా నియమించి తూతూ మంత్రంగా ఎన్నికలను నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా పాడేరు నియోజకవర్గంలో టిడిపి పార్టీ బలహీన పడుతుందని తెలిపారు. సీనియర్లను పరిగణలోకి తీసుకొని పార్టీని ముందుకు నడిపించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ అత్యధిక స్థానాలు సాధించాలంటే అన్ని వర్గాల టిడిపి నాయకులను కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వర్గ విభేదాలకు తావివ్వకుండా పార్టీని ముందుకు నడిపించాలని వారు కోరారు. అధిష్టానం పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించరాదని, క్షేత్రస్థాయిలో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకొని వెళ్లాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సత్తిబాబు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ మహాసభలు కీలకం



- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ.

**చింతపల్లిపెన్ పవర్ జూలై 4:**- భారత కమ్యూనిస్ట్ మహాసభలునిర్వహించుకోవడం ద్వారానే పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు వీలు పడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ఉద్యోగ భవన్ లో నిర్వహించిన అల్లూరి జిల్లా సమితి సమావేశానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలసి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలోనే గాక జాతీయస్థాయిలోను శాఖలు, మహాసభల ద్వారానే పార్టీని మరింత బలోపేతం చేసుకునే వీలుంటుందన్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులు కార్యచరణతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అదే క్రమంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పెంపును తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీ తో చేసుకున్న సోలార్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే సర్దుబాటు చార్జీల పేరిట విద్యుత్ చార్జీలను నాలుగుసార్లు పెంచి ప్రజలపై15,485 కోట్ల భారం మోపారని ఆరోపించారు. కార్మికుల హక్కులు కాలరాసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ నెల 9న నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకు కార్మికులు, కర్షకులు, రైతులు కలసి రావాలని, ఈ సమ్మెకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకర విష్ణుమూర్తి, షేక్ రహిమాన్, గంజారి రమణ, అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు, ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు, రావణాపల్లి ఎంపీటీసీ సభ్యురాలు ఇరువాడ సత్యవేణి, జిత్తు కుమార్, కూడా రాధాకృష్ణ, పోత్తూరు చిన్నారావు, కొర్ర మల్లేశ్వరరావు, గొల్లోరి కామేశ్వరరావు, ఇరువాడ దేముడు, దుంబ్రిగూడ మండల కార్యదర్శి రాజుబాబు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 209 మంది విద్యార్థులకు 15 లక్షల రూపాయలు స్కాలర్షిప్స్ జేబీ ఫౌండేషన్





## ముఖ్య అతిథి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 04** :జె బి ఫౌండేషన్ ద్వారా ఇంటర్ మరియు డిగ్రీ లలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు స్కాలర్షిప్స్ ను అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 209 మంది విద్యా ర్థులకు 15 లక్షల రూపాయలు స్కాలర్షిప్స్ ను అందజేసిన జేబీ ఫౌండేషన్ అతి చిన్న వయ సులో జె బి ఫౌండేషన్ ఏర్పాటు చేసి స్వదేశా నికి సేవలు అందిస్తున్న రోహన్ దేవిడ్లను సన్మానించిన ఎమ్మెల్యే,ఆక్సిజన్ టవర్స్ లో జె బి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇంటర్మీడి యట్ , డిగ్రీ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్స్ ను జె బి ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గ చేతుల మీదగా అందజేశారు . బి వి కే కాలేజ్, ఎ వి ఎన్ కాలేజీ ,గవర్నమెంట్ ఉమెన్స్ కృష్ణ కాలేజీ, కృష్ణా కాలేజ్ ల నుంచి సుమారు 209 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా స్కాలర్షిప్స్ ను అందజేశారు. ఇంటర్ మరియు డిగ్రీలలో,అత్యున్నత మార్కులు సంపాదించిన మరియు ఆర్థికంగా వెనకబడి ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ ఫౌండేషన్ ద్వారా సుమారు 15 లక్షల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించడానికి దోహదపడుతుందని , ప్రతి ఒక్కరూ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన రోహన్ ,దేవిడ్ల స్ఫూర్తితో ఉన్నత స్థానానికి ఎదిగి మరొకరు సహాయపడే విధంగా విజయం సాధించాలని తెలిపారు. తమ %ాజుe% కాలేజీ ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు విద్యను అందించడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుం దనీ అన్నారు. కెనడాలో నివసిస్తున్నప్ప టికీ స్వదేశానికి సహకరించాలని , ఫౌండేషన్ ఏర్పాటుకు సహకరించిన శ్రీమతి సాయి గారి నీ, శ్రీమతి శైలజ గారిని మరియు రోహన్ దేవిడ్లను సాలువ వేసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందించారు .

ఈ కార్యక్రమంలో బివికె ప్రిన్సిపాల్ రత్న శేఖర్ , ఏవిఎన్ ప్రిన్సిపాల్ సింహాద్రి నాయుడు గారు, గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ మంజుల గారు, కృష్ణా కాలేజ్ వైన్స్ ప్రిన్సిపాల్ జయ గారు మరియు శ్రీమతి రజని గారు, శ్రీ చీకటి రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు...

# గ్రూప్-2, గ్రేడ్-2 ఉద్యోగులకు నేడు సీపీటీ పరీక్ష



- ఏర్పాట్లపై సమీక్షించిన డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 04** :ఇటీవల వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితు లైన ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోని గ్రేడ్-2 ఉద్యోగులకు, గ్రూప్ -2 ద్వారా ఎంపికైన ఉద్యో గులకు శనివారం మూడు సెక్షన్లలో సీపీటీ కం ప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్టు పరీక్ష జరుగుతుం దని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధి కారి బీహెచ్ భవానీ శంకర్ తెలిపారు. ఎగ్జామ్ సెక్షన్, లైజనింగ్ అధికారులతో శు క్రవారం ఉదయం తన ఛాంబర్లో సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై సూచనలు చేశారు. మొదటి సెక్షన్ పరీక్ష ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు, రెండో సెక్షన్ 1.00 నుంచి 2.00 గంటల వరకు, మూడోది 4.30 నుంచి 5.30 గంటల వరకు ఉంటుందని వివరించారు. గాజు వాకలోని ఎస్.ఎస్. సొల్యూషన్స్ కేంద్రంలో జరిగే పరీక్షకు 186 మంది అభ్యర్థులు హాజ రవుతున్నారని పేర్కొన్నారు. కావున అధికారు లు అప్రమత్తంగా ఉండాలని, పరీక్షను విజయ వంతంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, గుర్తింపు కలిగిన ధృవీకరణ కార్డు తీసుకురావాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని హితవు పలికారు. ఎగ్జామ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్యామ్ ప్రసాద్, లైజనింగ్ అధికారి సూర్యకళ, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# డిసెంబరులో విశాఖ ఉత్సవ్: గంటాలి

- తెలంగాణను మించి ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి
- పాండ్రంగిలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు
- పద్మనాభం సందర్శనీయ ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ : మంత్రి దుర్గేష్





**పద్మనాభం, పెన్ పవర్ జులై 04.** :అల్లూరి సీతారామరాజు జన్మస్థలం పాండ్రంగిలో ఆయన 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టూరిజం మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే మానవ హక్కుల కోసం అల్లూరి పోరాడారని గుర్తు చేశారు. అల్లూరి మ్యూజి యం.. అనంత పద్మనాభస్వామి ఆలయం.. పొట్నూరులోని శ్రీ కృష్ణ దేవరాయల విజయ స్తూపం.బ్రిటీషర్లతో పోరాడిన చిన్న విజయరా మరాజు సమాధి.. గుడిలోవ ఆలయం.. అయి దు ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులను తీసుకు రావడం ద్వారా విశాఖను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు.

తెలంగాణను మించి ఏపీలో చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసుకునే అవకాశముందని సినిమా టోగ్రఫి మంత్రి దుర్గేష్ అన్నారు. సినిమా ఆదా యం కూడా ఏపీ నుంచే ఎక్కువగా వస్తుందని తెలిపారు. విశాఖలో స్టూడియోలు.. రికార్డింగ్, రీ రికార్డింగ్ థియేటర్లు.. వస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. చిత్ర పరిశ్రమను ప్రోత్స హించే ప్రయత్నంలో భాగంగా ఫిల్మ్ నగర్ కల్చ రల్ సెంటర్ కు 5 ఎకరాలు ఇప్పటికే మంజూరు చేశామని, ఈనెల 9 న జరిగే కేబినెట్ లో సాధ్య మైనంత ఎక్కువ కాలానికి లీజు నిర్ణయిస్తామని పేర్కొన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి అందించే పరిశ్రమ టూరిజం ఒక్కటేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు తెలిపారు. డిసెంబరులో విశాఖ ఉత్సవ్.. నవంబరులో భీమిలి ఉత్సవ్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల పాండ్రంగి బ్రిడ్జి త్వరలోనే పూర్తి చేస్తామ న్నారు.ప్రతి ఏటా భరతమాత పండుగ: పి.వి. ఎన్. మాధవ్,పాండ్రంగిలో భరతమాతకు ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ చెప్పారు. గ్రామంలో ఏటా జరిగే జాతరల మాదిరిగానే భరతమాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన అల్లూరి సదా స్మరనీయుడని పేర్కొన్నారు.చెరువు అభివృద్ధికి శంకుస్థాపన అల్లూరి మ్యూజియం సమీపంలోని చెరువు అభివృద్ధికి మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి. ఎన్. మాధవ్ శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, టూరిజం అధికారులు జగదీష్, మాధవి, బసంత్, కూటమి నాయకులు పరశురామరాజు, కోరాడ రమణ, కె. దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన రామస్వామి నాయుడు, రామరాజు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం భవనంలో అల్లూరి జయంతి వేడుకలు.



**అరకులోయ పెన్ పవర్ 4**:విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి కార్యక్రమన్నీ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర ఆధ్వర్యంలో అరకువేలి గిరిజన భవన్లో నిర్వహించడం జరిగింది. ఆదివాసులకు అడవిభూమి ఆదివాసులకు హక్కుగా ఉండాలని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గొప్పపోరటాయోదుడని అతని ఆశయ సాధనకు ఇప్పుడూ యువత ఆదర్శంగా తీసుకుని ఆదివాసుల హక్కులు,చట్టాలు అమలుకు కేంద్ర బిజెపి రాష్ట్ర టిడిపి కూటమి ఆదివాసీ వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర పిలుపిచ్చారు అనంతరం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అదని గ్రీన్ ఎనర్జీ సంస్థ తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ సామర్థ్యాన్ని 800 మెగా వాట్స్ నుండి 1800 మెగా వాట్స్ వరకు పెంచూతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో 51 తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్. 51జీఓ రాష్ట్ర ప్రభుత్వం పీసా ,1/70 ,అటవిహక్కుల చట్టానికి వ్యతిరేకంగా విడుదల చేసిందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలి ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలి.బాక్సైట్ నిక్షేపాలు ఏపీ ఎంఎండీసీ, జాతీయ అల్యూమినియం అభివృద్ధి సంస్థ కేటాయింపుపై ప్రభుత్వ వైఖరి ప్రకటించాలలని డిమాండ్ చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలనీ వర్షాకాలంలో వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు.పాడేరు మెడికల్ కాలేజీ నిర్మాణాలు పూర్తి చేసి ఈ ఏడాదినుండి 100 మెడికల్ కాలేజీ సీట్లకు అనుమతి ఇవ్వాలి.గిరిజన యూనివర్సిటీ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి.జన్మన్ యోజన గృహ నిర్మాణనికి యూనిట్ ఖరీదు 10 లక్షలు రూపాయలు పెంచాలి.గిరిజన సంక్షేమ హాస్టల్స్ లో ఆరోగ్య కార్యకర్తలు వెంటనే నియమించలి ఆదివాసీ విద్యార్థుల ఆరోగ్యా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం అరకువేలి మండలకార్యదర్శి జి,బుజ్జిబాబు గిరిజన సంఘం నాయకులు కె. రామారావు సి, ఐ టీ యూ నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను ఓడించడం ఎవరి తరం కాదు

- వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి

**కాకినాడ: పెన్ పవర్,జులై 4** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడం ఎవరి తరం కాదని వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం సన్నాహక సమావేశం శుక్రవారం కాకినాడ సిటీ నియోజకవర్గంలో నిర్వహించారు. దార్వంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ..-చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజల్ని మోసం చేసి మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచారు. ప్రజల్ని మోసం చేసే నాయకుడు కాదు వైయస్ జగన్. చంద్రబాబు గెలిచిన ప్రతిసారి దొంగ హామీలు ఇచ్చాడు. తూతూ మంత్రంగా ఈసారి కూడా చంద్రబాబు పథకాలు అమలు చేస్తాడు. చంద్రబాబు తూతూ పథకాలకు పవన్ కళ్యాణ్ మద్దతు పలికి వచ్చే ఎన్నికలకు వెళ్తారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసంపై ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించాలి. బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం తో ప్రతి ఇంటికి వెళ్తాం. వైయస్ జగన్ అమలు చేసిన పథకాల వల్ల ఎంత మేలు జరిగింది..చంద్రబాబు పథకాల వల్ల ఏం మేలు జరిగిందో ప్రజలకు తెలియజేస్తాం. వైయస్ జగన్ ప్రజల మధ్యకు రావడం తో...కూటమి నేతలకు దడ పట్టుకుంది. చంద్రబాబు మోసగాడు అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. కానీ చంద్రబాబు తో పథకాలు అమలు చేయిస్తానని పవన్ కళ్యాణ చెప్పడంతో ప్రజలు నమ్మి కూటమికి ఓట్లు వేశారు. చంద్రబాబు లానే..పవన్ కళ్యాణ్ కూడా ప్రజల్ని మోసం చేశాడు-అని ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఫైర్ అయ్యారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థినులకు ఉషాశ్రీ చరణ్ పరామర్శ

**శ్రీ సత్యసాయి జిల్లా: పెన్ పవర్,జులై 4**మంత్రి సవిత ప్రాతినిధ్యం వహిస్తున్న పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం పాపిరెడ్డిపల్లి కస్తూర్బా బాలికల వసతి గృహంలో శుక్రవారం జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థినులను వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి కేవీ ఉషాశ్రీచరణ్ పరామర్శించారు. కలుషిత ఆహారం తినడం వల్ల 20 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆసుపత్రికి తరలించకుండా వసతి గృహంలోనే అరకొర చికిత్స అందించడం, అధికారులు విద్యార్థినులను నేలపై పడుకోబెట్టి సెలైన్ బాటిళ్లు ఎక్కించడంతో మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆసుపత్రికి తరలించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వసతి గృహాల్లో ఆహార సురక్షిత ప్రమాణాలపై శ్రద్ధ చూపడం లేదని ఆమె మండిపడ్డారు. కాగా, మంత్రి సవిత పరామర్శకు వస్తున్నారంటూ పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. అక్కడ ఉన్న వైయస్ఆర్‌సీపీ నేతలపై టీడీపీ శ్రేణులు దౌర్జన్యం చేశారు. మీడియా ప్రతినిధులపై దాడికి యత్నించి, ఓ విలేకరి సెల్ ఫోన్ పగులగొట్టారు. ఈ ఘటనపై మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ మండిపడ్డారు.

## ఎన్డీఏ నేతలను చూసి చంద్రబాబు సిగ్గు తెచ్చుకోవాలి

- వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్
- ఇద్దరు ఎంపీలున్న జేడీఎస్ కేంద్రం నుంచి మామిడి కొనుగోళ్ళపై హామీ పొందింది
- మా మద్దతుతోనే కేంద్రం ఉందనే చంద్రబాబు, పవన్ కేంద్రంకు కనీసం లేఖ కూడా రాయలేదు
- మామిడి రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి వారికి ఎంతమాత్రం లేదు
- మండిపడ్డ వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి
- తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి: పెన్ పవర్,జులై 4:** మామిడి రైతులను ఆదుకునేందుకు పొరుగు రాష్ట్రాలకు చెందిన ఎన్డీఏ నేతలు చేస్తున్న ప్రయత్నాలను చూసైనా సీఎం చంద్రబాబు సిగ్గు తెచ్చుకోవాలని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. తిరుపతి లోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం ఇద్దరు ఎంపీలున్న కర్ణాటక జేడీఎస్ పార్టీ నేత కుమారస్వామి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తమ రాష్ట్రం లోని మామిడిని కొనుగోలు చేయించుకునేందుకు కేంద్ర మంత్రి ద్వారా హామీ లేఖను సాధించారని అన్నారు. తమ మద్దతుతోనే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఎందుకు కేంద్రం ద్వారా ఈ మేరకు భరోసాను పొందలేక పోతున్నారని నిలదీశారు. కనీసం కేంద్రానికి లేఖ రాయాలనే ఆలోచన కూడా వారికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మామిడి రైతుల కష్టాలపై వారికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనేందుకు ఈ నిర్లక్ష్యమే నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇంకా ఆయనేమన్నారంటే...

చిత్తూరు జిల్లాలో ఉన్న మాదిరిగానే పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోనూ మామిడి రైతులు కనీస గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారు. మామిడి రైతుల సమస్యలపై కర్నాటక లోని జేడీఎస్ పార్టీ నాయకుడు, కేంద్ర మంత్రి కుమారస్వామి దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతో పాటు తక్షణం తమ రాష్ట్రం లోని రైతులను ఆదుకోవాలని ఎన్డీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దీనిపై తక్షణం స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కర్నాటక రాష్ట్రం నుంచి 2.50 లక్షల టన్నుల మామిడిని కేజీ రూ.16లకు కొనుగోలు చేస్తామని హామీ ఇస్తూ అధికారికంగా లేఖ రాశారు. ఇద్దరు ఎంపీల మద్దతిచ్చిన జేడీఎస్ కి కేంద్రం స్పందిస్తే, 18 మంది ఎంపీల మద్దతిచ్చిన చంద్రబాబు, ముగ్గురు ఎంపీలతో మద్దతిచ్చిన పవన్ కళ్యాన్ ఎందుకు ఇలా ధైర్యంగా కేంద్రానికి లేఖ రాయడం లేదు? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ప్రజా సమస్యలపై పట్టించుకోవడం పూర్తిగా మానేశారు. సొంత జిల్లాలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా సీఎం చంద్రబాబు కనీస బాధ్యత తీసుకోవడం లేదు. ఒకపక్క రైతులు మద్దత ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే కుప్పం వచ్చిన చంద్రబాబు, 2029కి పీ4తో రాష్ట్ర స్వరూపాన్నే మార్చేస్తానని గొప్పలు చెప్పుకుంటున్నాడు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మామిడి పంటను ఎక్కువగా పండిస్తారు. ఆ నియోజకవర్గంలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే టీడీపీ ఎమ్మెల్యే థామస్ మాత్రం కోట్ల రూపాయలు వెచ్చించి జన్మదిన వేడుకలు చేసుకున్నారు. ప్రజా సమస్యలపై మా పార్టీ ప్రశ్నిస్తే తోలు తీస్తాం, కాళ్లు విరిచేస్తాం అనడం, సూపర్ సిక్స్ గురించి అడిగితే నాలుక మందం అని భయపెట్టాలని చూస్తున్నారు. అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేయాలనే ఉబలాటం తప్ప, ప్రజలకు ఈ ఏడాది పాలనలో ఒరగబెట్టింది శూన్యం. ప్రజా సమస్యలపై మా నాయకులు వైయస్ జగన్ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పుకోలేని చంద్రబాబు, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. వంచన, వెన్నుపోటు, హింసతో చంద్రబాబు పాలన సాగిస్తున్నారు.

### మద్దతుధర ఇస్తున్నామంటూ మాయమాటలు

మామిడి పంటకు మద్ధతు ధర చెల్లించకపోవడంతో లక్షల హెక్టార్లలో పండించిన పంటను రోడ్డుపై పారబోసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా రాయలసీమలో మరీ ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల గోస వర్ణనాతీతంగా ఉంది. ప్రభుత్వం కేజీకి రూ.4 ల మద్దతు ధర ప్రకటించినప్పటికీ ఏ ఒక్కరికీ చెల్లించిన పాపానపోలేదు. ఒక్కో ఎకరాకి 60 నుంచి 80 టన్నుల మామిడి ఉత్పత్తి అవుతోంది. పంట బాగా పండినా మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మామిడి రైతుల సమస్యలపై గళమెత్తి ప్రభుత్వం మెడలు వంచడానికి ఈనెల 9న చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం వస్తానని వైయస్ జగన్ ప్రకటించగానే, ఆయన ఎందుకొస్తున్నారంటూ చంద్రబాబు చిందులు తొక్కుతున్నారు. వైయస్ జగన్ వస్తున్నారనే భయంతో పల్ప్ ప్యాక్టరీ యజమానులతో చంద్రబాబు సంప్రదింపులు జరిపి కేజీ మామిడిని రూ.8లకు కొనుగోలు చేయాలని ఆదేశించాడు. ప్రభుత్వం రూ.4లు మద్దతు ధర చెల్లిస్తుందని చెప్పాడు. అయినా ఇటు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించకపోవడం, ఇంకోవైపు పల్ప్ ఫ్యాక్టరీ యజమానులు కేజీ రూ.2లకు మించి కొనకపోవడంతో మామిడి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించింది.

### ఈనెల 9న చిత్తూరు జిల్లాకి వైయస్ జగన్

ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా జూలై 9న మామిడి రైతులను పరామర్శించడానికి మా నాయకులు వైయస్ జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనకు వస్తారు. చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకుల ఆగడాలు మరీ ఎక్కువైపోయాయి. వైయస్ఆర్‌సీపీ నాయకులను వేధిస్తున్నారు. మా నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డిలను లేకుండా చేస్తే నియోజకవర్గంలో పార్టీని లేకుండా చేయొచ్చనే భ్రమల్లో ఉన్నట్టున్నారు. వారి కలలు ఎప్పటికీ నెరవేరవు. జిల్లా అధ్యక్షుడిగా ఆ నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలను కాపాడుకుంటాం.

# రూ.71.8 లక్షలతో అభివృద్ధి చేసిన ఎస్సీ హాస్టల్ ప్రారంభం గంటా





**భీమిలి, పెన్ పవర్,జులై 4** :విద్యా రంగానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పరదేశిపాలెంలో రూ.71.8 లక్షల దివీస్ ల్యాబ్స్ సి.ఎస్.ఆర్. నిధులతో మరమ్మతులు చేసిన ఎస్సీ బాలికల హాస్టల్ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమిలిలోని 9 ఎస్సీ హాస్టల్స్ లో వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి ఉత్తమమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యా వ్యవస్థను దేశంలోనే నెంబర్ వన్ గా చేయడానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెబుతూ.. దివీస్ వంటి పరిశ్రమలు సి.ఎస్.ఆర్. నిధులతో హాస్టల్స్ లో అవసరమైన సౌకర్యాలు అందిస్తున్నందుకు ఆయా యాజమాన్యాలను అభినందించారు. జీవితాలను మార్చగల శక్తి చదువుకు మాత్రమే ఉందని, బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడడం ద్వారా కుటుంబానికి.. ప్రభుత్వానికి.. మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని, దాన్ని సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. దివీస్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సీఎస్ఆర్ ప్రతినిధులు సురేష్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ రామారావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, గాడు అప్పలనాయుడు, గరే గుర్నాథ్, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, వాండ్రాసి అప్పలరాజు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడంబాధాకరమని, పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే పి 4 లక్ష్యం ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 04 :** పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047-పి 4 కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణంధ్ర 2047 కార్యక్రమం లో భాగంగా జిల్లా దార్శనికత కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా స్థాయి కమిటీ సమావేశన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సీ ఎస్ ఆర్ ప్రతినిధులతో జిల్లా ఇంచా ర్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సయిజ్ మారియు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అన కాపల్లి లోకసభ సభ్యులు డాక్టర్ సీ ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , యలమంచిలి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారా యణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా జిల్లా ప్రణాళికాధికారి జి .రామారావు ప్రభు త్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి 4) పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఇంచార్జ్ మంత్రి, కలక్టర్, ఎం పి, శాసనసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ - స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్స్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గాల వారీగా బంగారు కుటుంబాల ను, మార్గదర్శులను గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ఆదాయం, కుటుంబ ఆ దాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చించుకున్నామన్నారు. ప్రత్యేకంగా వ్యవసా యం, సర్వీసు, ఇండస్ట్రీ రంగాల వారిగా అభి వృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నా రు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వ యం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారని ఆయన పేర్కొన్నారు.విశాఖ జిల్లా తలసరి ఆదాయ. రూ.4లక్షలుగా ఉంటే.. అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడం బాధాకరమని, ఇంత వ్యత్యాసం ఉండటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి 4 కార్యక్రమం ద్వారా పేదరికంలో ఉండే వారికి ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమాజం లో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోబోతున్నామన్నారు. అనకాపల్లి జిల్లాలో 64,518 మంది బంగారు కుటుంబాలను గుర్తిం చగా, లక్ష మందికి పైగా కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా ప్రైవేట్ వ్యక్తుల ప్రోత్సాహం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాల్సిన అవస రం ఉందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగా ల్లో తోడ్పాటు అందించడం ద్వారా మాత్రమే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 2104 బంగా రు కుటుంబాలు గుర్తించి 1700 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటుగా ఆర్థిక తోడ్పాటు అందించే లా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో ఎవరూ తీసుకొని వినూత్న కార్య క్రమం మన రాష్ట్రంలో రూపొందించా మన్నారు. గతంలో జన్మ భూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం దేశ విదేశాల నుండి వచ్చారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో %చీ=×% లను గుర్తించి పేదరికం పట్ల పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని అధికారులను ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు.

అనంతరం ఈ ఆంశంపై కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంచార్జ్ మంత్రి మాట్లాడారు.

ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ సీ ఎం రమేష్, కలెక్టర్ విజయ క్రిష్ణన్, యలమంచిలి, మాడు గుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు మల్లా సురేంద్ర బాబు, ప్రగాఢ నాగేశ్వరావు, పి వి జి కుమార్, పీలా గోవిందా రావు, బత్తుల తాతయ్య, డి అర్యో వై. సత్యనారాయణ రావు, జిల్లా అదనపు ఎస్పీ అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామ రావు, జిల్లా ఎక్సయిజ్ శాఖ అధికారి వి. సుదీర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి అల్లూరి128వ జయంతి వేడుకలు.







**చింతపల్లి పెన్ పవర్ జూలై 4** :-స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరిసీతారామరాజు పోరాటపటిమచిరస్మరణీయమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ఉద్యో గులు, విద్యార్థులు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, పాత బస్ స్టాండ్లో తహసీల్దార్ టి. రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, ఆదర్శ ప్రాదమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యూఏ నరసింహారావు, వ్యవసాయ కార్యాలయం ఆవరణలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా నాయకుడు పాంగి ధనుంజయ్, మండల కార్యదర్శి సాగిన చిరంజీవి అల్లూరి చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను విడచి ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల దురా గతాలను భరించలేక వీరోచితంగా సీతారామరాజు పోరాడి అమరుడయ్యాడన్నారు. ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని, చింతపల్లి బ్రిటీష్ పోలీసు స్టేషన్ ఆధునీకరణ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె. బయ్యపురెడ్డి, డాక్టర్ బాలహుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్ బాబు, బీఎన్ సందీప్ నాయక్, జోగారావు, డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి, వైసీపీ నాయకులు జల్లి సుధాకర్, కంకిపాటి రామారావు, బూసరి కృష్ణ పాల్గొన్నారు.

# సిల్వర్ జూబిలీ అలుమ్ని రీయూనియన్ - 2025

## 1996-2000 బ్యాచ్ - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ - బాపట్ల

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 5**

25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని అనంతపు జ్ఞాపకాలతో జరుపుకుంటూ, బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ 1996–2000 కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ బ్యాచ్ విద్యార్థులు తమ సిల్వర్ జూబిలీ రీయూనియన్ సందర్భంగా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించారు. విద్య, స్నేహం, ఆశయాల కలయిక అయిన ఆ కాలక్షేపాన్ని మళ్లీ గుర్తు చేసుకుంటూ, కళాశాల వాతావరణం భావోద్వేగాలతో నిండిపోయింది. వేడుకల ఆరంభంలో ప్రిన్సిపాల్ డా. ఎన్. రామా దేవి మేడం స్వాగతోపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంలో ఆమె కళాశాల సాధించిన విశేష విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను ప్రతిపాదించారు. “మన కళాశాల విద్యా ప్రమాణాలలో కొనసాగుతున్న పురోగతి, పరిశోధనా ప్రాధాన్యత, మరియు విద్యార్థులకు అందిస్తున్న విస్తృత అవకాశాలు భవిష్యత్‌లో మరింత గొప్పస్థాయికి తీసుకెళతాయి,” అని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ రీయూనియన్ కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు హెచ్ ఓ డి, మరియు అధ్యాపక బృందం సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. అలుమ్ని సభ్యులతో వారు ఆప్యాయంగా మమేకమై, పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ మహత్తర వేడుకకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, అలుమ్ని సభ్యులను హృదయపూర్వకంగా ఆహ్వానించారు. “మీరు ఇప్పుడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నా, ఈ విద్యాసంస్థను మరువకుండా, మీ అనుభవాలను యువ విద్యార్థులతో పంచుకుంటూ వారిని ప్రోత్సహించండి,” అని ఆయన అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ



కార్యదర్శి మనం నాగేశ్వరరావు మాట్లాడుతూ, “ఇది మనందరికీ ఎంతో గర్వకారణమైన, భావోద్వేగతమయిన క్షణం. మీరు తదుపరి రీయూనియన్‌కి మీ కుటుంబ సభ్యులతో రావాలని కోరుకుంటున్నాం,” అని పేర్కొన్నారు. బీఈసీ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు ఈవీఎస్ సాయి బాబు గారు, 1996–2000 కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ బ్యాచ్ సభ్యులను బీఈసీ అలుమ్ని అసోసియేషన్‌లో చురుకుగా భాగస్వామ్యం కావాలని కోరారు. “ఒకతాటిపై కలిసి, ఈ సంస్థకు, సమాజానికి సేవలందించేందుకు మనం ఒక శక్తివంతమైన నెట్‌వర్క్‌గా మారాలి,” అని ఆయన అన్నారు. బీఈసీ అలుమ్ని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. బాలాజీ ప్రసాద్ , అలుమ్ని సభ్యులను సెమినార్లు, వర్క్‌షాప్‌లు, మెంటారింగ్ సెషన్లు వంటి ఉపకార



కార్యక్రమాల ద్వారా కళాశాలకు సాంకేతిక, శక్తిమంతమైన మద్దతు అందించాలని ఆకాంక్షించారు. ఈ రీయూనియన్‌లో అత్యంత భావోద్వేగభరితమైన క్షణం, వీరికి బోధన చేసిన ప్రియ ఉపాధ్యాయుల సన్మానం. ముఖ్యంగా డా. ఎన్. సుధాకర్ సర్ కు ప్రత్యేకంగా ఘన సన్మానం నిర్వహించారు. విద్యార్థులు తమ విద్యా దశలో జరిగిన అనుభవాలను, మధుర జ్ఞాపకాలను, వ్యక్తిగత సంఘటనలను మనస్ఫూర్తిగా పంచుకున్నారు. ఈ సిల్వర్ జూబిలీ రీయూనియన్ – 2025, పాత జ్ఞాపకాలతో, కొత్త ఆశయాలతో, భావోద్వేగాలతో నిండి విజయవంతంగా ముగిసింది. ఒకరికొకరు ప్రేరణగా మారుతూ, కళాశాల అభివృద్ధికి తమవంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో అందరూ మరొకసారి కలిసే దిశగా ముందుకు సాగారు.

# సాతులూరి రత్నపాల్‌కు ఘన సన్మానం





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 5**

పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శనివారం సాతులూరి రత్నపాల్ 65వ జన్మదినాన్ని పురస్కరించుకుని అల్లూరి వారి పాలెం గ్రామంలోని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రత్నపాల్ ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే వ్యక్తిగా పేరుగాంచారు అని అన్నారు. అంతేకాకుండా సమాజానికి ఎంతో సేవచేసారు అని అయన సేవలను కొనియాడుతూ, వారి సామాజిక నిబద్ధత, ప్రజల పట్ల చూపిన విధేయతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కోనసాగింది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కరీముల్లా, పాలపర్తి వెంకటేశ్వర్లు, కందుల ఎజ్రా, గంటేనపాటి గాబ్రియేల్, కుక్కల పౌల్, జిల్లా యువజన అధ్యక్షుడు ఆకాష్ మరియు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని రత్నపాల్, సుజాత పాల్ దంపతులను అభినందించారు.

# యాజలి ఎఫ్ టీ ఓ ఆధ్వర్యంలో ఆగ్రో కెమికల్ కంపెనీస్ మేళా....





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 5:**

కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో రైతుల కోసం ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఆగ్రో కెమికల్ కంపెనీస్ మేళ శనివారం నిర్వహించారు. ఈ ఎఫ్ టి ఓ అర్గ్రో కెమికల్స్ మేళ నిర్వహించిన మేళాలో నార్మల్ ఆగ్రో ఇండియా కంపెనీ వారు రైతులకు అందుబాటు ధరలలో కొత్త రకం మందులను రైతులకు అందుబాటులోకి తీసుకురావటం జరిగింది.. జట్రైఫోటాప్‌జ అనే తెగులు మందు వరి మిరప మినుము పత్తి పెసర వంటి పంటలలో తెగులను అరికట్టడంలో దీర్ఘకాలికంగా పనిచేస్తుంది. అలాగే మౌంటెన్ అనే పురుగుమందు వరి పంటలో వచ్చే సుడిదోమ, గుడ్డు, పిల్ల మీద పని చేసే సరికొత్త ఉత్పాదన. యాజలి ఎఫ్ టీ ఓ ఆధ్వర్యంలో జరిగిన ఆగ్రో కెమికల్ మేలాకు యాజల గ్రామం నుండి విశేష స్పందన లభించింది. ఈ మేళాకు యాజుల గ్రామమే కాకుండా చుట్టుపక్కల ఉన్న 30 గ్రామాల రైతు సోదరులు ఈ నెలలో పాల్గొనడం జరిగింది. ఈ మేళాకు విచ్చేసిన రైతులతో సేల్స్ టీ స్ ఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఈ రాబోయే ఖరీఫ్ కాలంలో రైతులు పండించే పంటలకు వచ్చే సస్యరక్షణ తెగుళ్లను నివారించడానికి మౌంటెనా అనే పురుగుమందులను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల 30 గ్రామాల రైతులు సోదరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన డాక్టర్ భానుమూర్తి



**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్), మచిలీపట్నం, జులై, 05:**

ఎస్సీ కమిషన్ చైర్మన్ మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాల ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి భాను మూర్తి మర్యాదపూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన డాక్టర్ భానుమతి కొద్దిసేపు ఆయనతో గడిపి పలు విషయాలపై సంభాషించారు.

## గడపగడపకు సుపరిపాలనలో

# తొలి అడుగు కార్యక్రమం

### - కాగిత కృష్ణ ప్రసాద్ -నియోజకవర్గ ప్రజలకుఎల్లప్పుడు అండగాఉంటాను - కాగిత









**స్టాఫ్ రిపోర్టర్,(పెన్ పవర్) మచిలీపట్నం, జులై, 05:**

పెదన మండలం చోడవరం గ్రామంలో ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమంలో పెదన నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించిన పెదన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మన పెదన నియోజకవర్గ ప్రజలకు రెట్టింపు సంక్షేమం అందించే దిశగా మేము నిరంతరం కృషి చేస్తున్నాం. గడపగడపకు వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీకు ఎంతవరకు అందుతున్నాయో లేదో అని తెలుసుకుని ఎక్కడైనా సమస్యలు ఉంటే అవి వెంటనే సంబంధిత అధికారులకు అక్కడ నుంచి ఫోన్ కాల్ చేసి పరిష్కారం అవ్వాలని అధికారులకు తెలియజేయడం జరిగింది. పట్టణ ప్రజలు ఎంతో సంతోషంగా కాగిత కృష్ణ ప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్యలోనే పేదలకు సంక్షేమం, యువతకు అవకాశాలు, మహిళలకు ఆత్మవిశ్వాసం, వృద్ధులకు భరోసా ఇవ్వడంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి మరువలేనిది ఆని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.%

### ఏపీ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాసు.ను కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ గా నియమించిన కేంద్రం

### జైళ్లలో అత్యాధునికరణ పనులకు శ్రీకారం, కేంద్ర ప్రభుత్వం పోలీస్, న్యాయవ్యవస్థ జైల్ శాఖ అనుసంధాన ప్రక్రియ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 5:**

కేంద్ర ప్రభుత్వం పోలీస్ న్యాయవ్యవస్థ జైల్స్ సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.% తో కేంద్ర ,రాష్ట్ర జైళ్లలో అత్యాధునిక టెక్నాలజీ వ్యవస్థ కు శ్రీకారం వివరాలు తెలియపరిచిన ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాస్. విశాఖ కేంద్ర కారాగారం లో విలేకరులతొ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జైళ్లలో సూపరిండెంట్లకు14 లాప్టాప్ 108 కంప్యూటర్లు ప్రింటర్లు స్కానర్లు మంజూరు చేయడం జరిగిందని,జిల్లా,కేంద్ర, మహిళల కారాగారాల సూపరిండెండెంట్ లకు14 లాప్టాప్ లు, కంప్యూటర్లు ఇవ్వడం జరిగిందని, ఖైదీలకు సంబంధించిన సమాచారాన్ని నిక్షిప్తపరిచి సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎఫైర్స్ కి అనుసంధానం చేయడం జరుగుతుందని సమాచార సౌలభ్యత కోసం వీటిని అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ద్వారా సాంకేతికతను పరిపాలనను అనుసంధానం చేసే దిశగా ఈ ఆధునిక ప్రక్రియను వాడుకులోకి తీసుకుని రావడం జరుగుతుందని, తద్వారా సమాచార సేకరణ సమాచార క్రమబద్ధీకరణ సమాచార నిల్వలకు సంబంధించి అత్యంత గోప్యంగా వీటిని ఉంచడం జరుగుతుందని దానికోసం ఈ నూతన అత్యాధునిక వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా వ్యక్తిగత పూర్తి సమాచారాన్ని పొందుపరచడం అవసరాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడం అవ్వడానికి వ్యవస్థ ఉపయోగపడుతుందని, ఖైదీలు యొక్కప్రతి ఒక్కరి వ్యక్తిగత సమాచారం దేశం మొత్తం అధికారులకు తెలుస్తుందని తద్వారా సమయము సమాచారము అత్యంత వేగవంతంగా చేరవేయడం జరుగుతుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశం లో రాష్ట్రాలు ఉన్న సీసీ కెమెరాలు వ్యవస్థ వాటి యొక్క పనితీరు మొత్తం కూడా ఎంతవరకు వీటిని వినియోగంలోనికి తీసుకుని వచ్చారు అన్నది కేంద్రం ఆడిట్ కమిటీని వేసింది ఇందులో నలుగురు జైలు శాఖ అధికారులు,ఇద్దరు బి పి ఆర్ డి అధికారుల మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ నివేదిక మేరకు నియమించడం జరిగిందని, కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ ఇండ్ల శ్రీనివాసు ను నియమించింది. ఇందులో 20 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగిందని ఈనెల 20 నుండి 20 రాష్ట్రాలలో కమిటీ ఐదు నెలల పాటు పర్యటించి ఇదే సంవత్సరం డిసెంబర్ నెలలో నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్, కెమెరా యొక్క క్వాలిటీ ఫిక్సెల్స్ టెక్నికల్గా వాటి యొక్క పనితనం కెమెరా ఎంత పరిధిలో వీడియో క్యాప్చర్ చేయడం జరుగుతుంది అనే అంశాలను, పర్యటనలు ఎంపిక చేసిన జైల్ల నే కాకుండా నిర్ణయం మేరకు వేరే ప్రాంతాలను కూడా ఉన్న జైలను కూడా సందర్శించడం జరుగుతుందని,ముఖ్యంగా ఇ – ప్రీజన్స్ ఇ –సిస్టం పనితీరు క్యాప్చర్ చేస్తున్న డేటా రక్షణ చర్యలు సీసీ కెమెరా పనితీరు మొదలగు అంశాలపై పర్యవేక్షణ ఉంటుందని వీటిలో గ్రేడ్లు ఉంటాయని ఉత్తమ గ్రేడ్ కనబరిచిన జై లను కూడా గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు.

## ఘనంగా నిర్వహించిన రక్షణ సైన్యం నూతన రాష్ట్రీయ నాయకుల ప్రతిష్ట కార్యక్రమం






**పెన్ పవర్ బాపట్ల జులై 5**

రక్షణ సైన్యం నూతన రక్షణ సైన్యం రాష్ట్రీయ నాయకుల గా నియమించబడిన కమిషనర్ దాసరి డానియల్ రాజు ప్రతిష్ట కార్యక్రమం శనివారం నాడు బాపట్ల రక్షణ సైన్యం సెంట్రల్ కోర్ నందు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ కమిషనర్ లాల్కియాంలోవ మరియు లేహలింపుయ్ దంపతులు విచ్చేసి నూతన సైన్యం రాష్ట్రీయ నాయకులుగా ప్రతిష్టించటం జరిగింది. ఈ కార్యక్రమనకు ఇండియన్ సెంట్రల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి అనేకమంది మండల నాయకులు మరియు సేవకులు రక్షణ సైన్యం వీరులు యవనస్తులు స్త్రీలకూటం వారు పాల్గొని నూతన నాయకులు వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. బాపట్ల మండల నాయకులు మేజర్ పి ఏసు పాదం పర్యవేక్షణలో స్థానిక డివిజన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బి.ఎ బెనర్జీ మేనన్, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, కాగిత వరప్రసాద్, గేరా మందపాటి డేవిడ్ రాజుమణిభూషణ్, దాసరి శ్యామ్ బాబు మరియు ఆర్య కొర్నేలు యొక్క సహకారంతో ఏర్పాటులను నిర్వహించి ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కంచర్ల రామయ్య సంస్మరణ కార్యక్రమంలో ప్రముఖులతో కలిసి పాల్గొన్న వికృర్తి



**పెన్ పవర్ చల్లపల్లి జులై 5**

ప్రముఖ పాత్రికేయులు, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ కంచర్ల రామయ్య సంస్మరణ కార్యక్రమంలో విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పలువురు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య జూన్ 19వ తేదీన మరణించారు. శనివారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రామయ్య సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి లతో పాటు పలువురు టిడిపి ముఖ్య నేతలతో కలిసి విక్కుర్తి శ్రీనివాస్, రామయ్య పెదకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, పాత్రికేయునిగా రామయ్య సేవలను కొనియాడారు. ఈనాడులో పనిచేస్తూ, ఈనాడు రామయ్యగా ప్రసిద్ధిగాంచిన కంచర్ల రామయ్య ఎన్నో ప్రజల సమస్యలను వెలుగులోనికి తెచ్చి, పరిష్కరించిన ఘనత రామయ్యకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలతో కొద్దిసేపు ప్రస్తుత రాజకీయాల గురించి విక్కుర్తి చర్చించారు.

## శుభం.. బాలినేని అదృష్టం పండింది ..!



ఔను.. ఒంగోలు రాజకీయ నాయకుల్లో ఇదే చర్చ సాగుతోంది. ఏ ఇద్దరు కలుసుకున్నా.. బాలినేని అదృ ష్టం పండిందనే చెబుతున్నారు. ప్రస్తుతం జనసేనలో ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డికి.. ఆ పార్టీ అధినేత అభయం ప్రసాదించారని అంటున్నారు. త్వరలోనే ఆయనకు కీలకమైన శు భవార్త అందుతుందని చెబుతున్నారు. దీనిపైనే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుండడం గమనార్హం గత ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి బయటకు వచ్చిన బాలినేని జనసేనలో చేరారు.నేరుగా ఆయన జనసేన నాయకులు నాగబాబు, పార్టీ చీఫ్ పవన్‌ను కలిసి.. ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమయంలో ఆయన ఎమ్మెల్సీసీటు కావాలని కోరారన్న ప్రచారం జరిగింది. అయితే.. ఇప్పటి వరకు నెరవేరలేదు. సుమారు 8 మాసాలుగా బాలినేని ఎదురు చూస్తున్నారు. కానీ.. దీనిపై క్లారిటీ రాలేదు. తాజాగా ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన పవన్ కల్యాణ్.. చివరి నిముషంలో బాలినేనిని ఆకాశానికి ఎత్తేశారు. ఆయనను తనకు అత్యంత ఆప్తుడిగా పేర్కొన్నారు.చాలా నిఖార్సయిన రాజకీయ నాయకుడిగా కూడా పవన్ ప్రశంసించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తనకు ఎంతో సాయం చేశారని.. బాలినేని గురించి పవన్ చెప్పడం గమనార్హం. అనంతరం.. ఇరువురు నాయకులు రెండు నిమిషాల పాటు.. ప్రత్యేకంగా చర్చించుకున్నారు. ఈ చర్చల తర్వాతే.. బాలినేని అదృష్టం పండిందన్న వాదన బయటకు వచ్చింది. అంటే.. దీనిని బట్టి.. త్వరలోనే బాలినేనికి ఎమ్మెల్సీ చాన్స్ దక్కే అవకాశం ఉంటుందన్న చర్చ జరుగుతోంది. అయితే.. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు.ఇదిలావుంటే.. స్థానికంగా బాలినేనిని వ్యతిరేకిస్తున్న జనసేన నాయకుడు కాశీనాథ్ సహా కొందరికి పవన్ కల్యాణ్.. పరోక్షంగానే బాలినేని వాల్యూ తెలిసేలా కామెంట్లు చేశారు. బాలినేని చాలా ముఖ్యనాయకుడని.. ఆయనతో తనకు ఎంతో పరిచయం ఉందని వ్యాఖ్యానించారు. తద్వారా.. ఇప్పటి వరకు బాలినేని విమర్శిస్తూ వచ్చిన నాయకులను పవన్ కంట్రోల్ చేసినట్టు అయింది. దీంతో ఇప్పటి వరకు పార్టీ మారినా.. పెద్దగా దూకుడు లేని బాలినేని ఇక నుంచి యాక్టివ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏదేమైనా.. పవన్ ప్రకాశం పర్యటన.. బాలినేనిని ఖుషీ చేసిందన్నది వాస్తవం.

## 3 ఇన్నింగ్స్ లు.. 300 పరుగులు.. ఆ పేస్ బౌలర్ పై దారుణ ట్రోలింగ్



ఇంగ్లండ్ తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో టీమ్ ఇండియా తరఫున యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్, కెప్టెన్ శుబ్ మన్ గిల్, సీనియర్ బ్యాట్స్ మన్ కేఎల్ రాహుల్ సెంచరీలతో దుమ్మురేపుతున్నారు. వీరితో పాటు మరో ఆటగాడు కూడా 'సెంచరీలు' చేస్తున్నాడు.. కానీ, అది బ్యాట్ తో కాదు.. బంతితో.. మంచి పేస్ తో పాటు ఎత్తు ఉన్న అతడు ఇంగ్లండ్ పిచ్ లపై బౌన్స్ రాబట్టి వికెట్లు తీస్తాడని తుది జట్టులోకి తీసుకుంటే తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. వికెట్లు తీయడం అటుంచి.. టి20ల స్థాయిలో పరుగులు ఇచ్చేస్తున్నాడు. అతడు బంతి అందుకుంటే ప్రత్యర్థి బ్యాట్స్ మెన్ కు పండుగే అన్నట్లు ఉంది పరిస్థితి. ఇటీవలి ఐపీఎల్ లో ప్రసిద్ధ్ క్రిష్ణ టాప్ వికెట్ టేకర్. మొత్తం 25 వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకున్నాడు. ఆ ప్రదర్శనతోనే అతడిని ఇంగ్లండ్ తీసుకెళ్తే దారుణంగా విఫలం అవుతున్నాడు. తొలి టెస్టులో ఏకంగా రెండు ఇన్నింగ్స్ లో కలిపి 220 పరుగులు ఇచ్చేశాడు. ఐదు వికెట్లు తీశాడన్న మాటే కానీ.. ఇంగ్లండ్ చేసిన మొత్తం 838 పరుగుల్లో 25 శాతం ప్రసిద్ధ్ వే అయితే ఎలా?ఇక రెండో టెస్టులోనూ ప్రసిద్ధ్ పూర్తిగా గాడి తప్పాడు. పిచ్ నుంచి సహకారం లేదనే సంగతి వాస్తవమే. కానీ, పరుగులు ఇవ్వకుండా బ్యాట్స్ మెన్ ను కట్టడి చేయడమూ ముఖ్యమే కదా..? ఈ టెస్టులో ఏకంగా 13 ఓవర్లలో 72 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. షార్ట్ పిచ్ బంతుల వ్యూహం పనిచేయకపోవడంతో ప్రసిద్ధ్ ను ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ ఉతికి ఆరేశాడు. అసలు స్మిత్ సెంచరీకి ప్రసిద్ధ్ బౌలింగే కారణమని సోషల్ మీడియాలో ట్రోలింగ్ నడుస్తోంది.ఓవైపు ఎడమచేతివాటంతో పాటు స్వింగ్ బౌలర్ అయిన అర్షదీప్ సింగ్ ను కాదని ప్రసిద్ధ్ ను ఆడిస్తున్నా.. అతడు తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. దీంతో నెటిజన్లు ఓ ఆట ఆడుకుంటున్నారు. "ప్రసిద్ధ్ కంటే.. 35 ఏళ్ల భువనేశ్వర్ మంచిగా బౌలింగ్ చేస్తున్నాడు. అతడు స్వింగ్ బౌలర్ కూడా. ఇంగ్లండ్ లో వికెట్లు తీయగలడు" అని ఒకరు... "ఇదేం సెలక్షన్? ప్రసిద్ధ్ ఓవర్ కు 6 బౌండరీలు ఇస్తున్నాడు. అర్షదీప్ డరెస్సింగ్ రూమ్ లో ఉన్నాడు. ప్రసిద్ధ్ మ్యాచ్ లు ఆడుతున్నాడు" అని మరొకరు దుమ్మెత్తిపోశారు. "విరాట్ కోహ్లి కాదు.. ప్రసిద్ధ్ క్రిష్ణ రన్ మెషిన్. భారత్ తరఫున హారిస్ రవూఫ్ (భారీగా పరుగులిచ్చే పాక్ పేసర్)" అని ఇంకొకరు ఎద్దేవా చేశారు. ప్రసిద్ధ్ కు రిటర్న్ టికెట్ బుక్ చేయండి.. బిజినెస్ క్లాస్ టికెట్ కొనిస్తా అని మరో అభిమాని ప్రపోజ్ చేశాడు.

## చిన్నమ్మ కోసం చంద్రబాబు చక్రం తిప్పుతారా ..!



రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అంటారు. అలానే.. చంద్రబాబు కుటుంబాని కి.. దగ్గుబాటి కుటుంబానికి మధ్య రాజకీయ వైరుధ్యాలు ఒకప్పుడు ఉన్నా.. ఇప్పుడు దాదాపు సమసిపోయా యన్న భావన అయితే ఉంది. ఒకప్పుడు ఆ ఇంటిపై కాకి.. ఈ ఇంటిపై వాలని విధంగా రాజకీయాలు చేసుకున్నారు. పరస్పర వైరుధ్యంగా రాజకీయాలు చేసుకున్నారు. కానీ, గత కొన్నాళు ్లగా ఈ రెండు కుటుంబాలు కలిసిపోయిన పరిస్థితి కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షురాలు రేసులో ఉన్నారని భావిస్తున్న రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విషయంలో చంద్రబాబు చక్రం తిప్పుతారా? అనే చర్చ తెరమీదికి వచ్చింది. ప్రస్తుతం ఈ విషయం కూటమి పార్టీల్లోనూ చర్చగా మారింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడుగాఉన్న జేపీ నడ్డా .. ఈ నెల ఆఖరులో ఆ పదవిని వదులుకోనున్నారు. ప్రస్తుతం దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్షులను మారుస్తోంది. వీరి ఎంపిక పూర్తయిన దరిమిలా వెంటనే జాతీయ నాయకత్వంపై దృష్టి పెట్టనుంది.ఈ దఫా దక్షిణాది నుంచి జాతీయ అధ్యక్ష పదవికి నాయకులను ఎంపిక చేయాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఉత్తరాదిలో ఓటు బ్యాంకు తగ్గుతున్న నేపథ్యంలో బీజేపీ దక్షిణాదిపై ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. పైగా.. దక్షిణాదిలోనూ ఎక్కువ మంది మిత్రులు ఉన్నారు. ఈ క్రమంలోనే దక్షిణాదికి చెందిన వారిని పార్టీ చీఫ్‌లుగా తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, వానతి శ్రీనివాసన్‌ల పేర్లు వినిపిస్తున్నాయి.ఈ ముగ్గురిలో ఎక్కువగా అవకాశం దగ్గుబాటికే ఉందన్న చర్చ కూడా ఉంది. దీనికి కారణం.. కూటమిలో మిత్ర పక్షంగా ఉన్న టీడీపీ అధినేత చక్రం తిప్పే అవకాశంఉందని సమాచారం. వాస్తవానికి బీజేపీ వ్యవహారమే అయినా.. చంద్రబాబు చెబితే.. కేంద్రంలోని వారు కూడా వింటారన్న వాదన ఉంది. గతంలోనూ రెండు మూడు సార్లుఇలానే జరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు చిన్నమ్మకు కూడా.. చంద్రబాబు చక్రం తిప్పే అవకాశం లేకపోలేదని.. కొందరు అభిప్రాయపడుతున్నారు.

మెకు కూడా బీజేపీలో మంచి పలుకుబడి ఉండడం.. ఏపీలో కూటమి కట్టడంలోనూ.. అధికారంలోకి తీసుకురావడంలోనూ కీలకం గా వ్యవహరించిన నేపథ్యంలో బీజేపీ సంతృప్తిగానే ఉంది. సో.. ఈ పరిణామాలన్నీ కలిసి వచ్చి.. పురందేశ్వరికి పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## 'అతి' కూడా మంచిది కాదేమో బాబూ.. !



ఎప్పుడూ మంచిది కాదు. అది రాజకీయాలైనా, వ్యక్తిగతమైన, కుటుంబ సంబంధాలైన అతిగా వ్యవహరించిన, అతిగా మా ట్లాడిన, అతిగా విమర్శించిన.. ఎప్పటికీ అది ప్రమాదకరమైన సంకేతాలనే ఇస్తుంది. అతిగా విమర్శించి, అతిగా తిట్టిపోసిన నాయకులు తర్వాత కాలంలో రాజకీయంగా పుంజుకున్నారనేది అందరికీ తెలిసిందే. ఉదాహరణకు ప్రధాన మంత్రిగా ఉన్న నరేంద్ర మోడీని 2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ప్రచారం చేసింది. ఆయనను సంఘ విద్రోహ శక్తిగా.. మతాల మధ్య చిచ్చుపెట్టే నాయకుడిగా.. ముస్లిం మైనారిటీలకు వ్యతిరేక వ్యక్తిగా కూడా దేశవ్యాప్తంగా ప్రచారం చేసింది. కానీ ఇదే వ్యతిరేక ప్రచారం.. నరేంద్ర మోడీ పట్ల ప్రజల్లో చర్చకు వచ్చేలాగా చేసింది. తర్వాత కాలంలో ఆయన ప్రధాని కావడానికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యతిరేక ప్రచారం ఒక కారణమనేది రాజకీయ విశ్లేషకులు చెబుతారు. ఆయన ఒక్కడే కాదు కేసీఆర్ను కూడా గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు తీవ్ర స్థాయిలో అసెంబ్లీలోను బయట కూడా విమర్శలు గుప్పించేవారు. – మీ వల్ల ఏం జరుగుతుంది. మీరు ఏం సాధిస్తారు – అని వైయస్ అడిగిన ప్రశ్నలు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత బహిరంగ సభలో కూడా కేసీఆర్ వల్ల ఏమీ కాదని చెప్పుకొచ్చారు. ఇలా కేసీఆర్ ను ఒక విలన్ గా, ఒక రాజకీయ అసమర్ధుడిగా చేసిన ప్రచారం.. తర్వాత కాలంలో ఆయనను ప్రజల్లో మరింత రాటు తేలే నాయకుడిగా మార్చాయి. అంటే అతిగా ప్రచారం చేయటం అనేది ఆనాడైనా.. ఏనాడైనా రాజకీయాల్లో మంచిది కాదు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే జగన్ ను మరింతగా టార్గెట్ చేస్తూ చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు అంత మంచిది కాదనే అభిప్రాయం టిడిపి నాయకులు మధ్య వినిపిస్తోంది. సీనియర్ నాయకుల నుంచి జూనియర్ నాయకుల వరకు కూడా జగన్‌ను అనవసరంగా మనం ఎక్కువగా టార్గెట్ చేస్తున్నామేమో అని వ్యాఖ్యానిస్తున్నారు.ఇటీవల జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఒకరిద్దరు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు.. ఇదే అభిప్రాయాన్ని చంద్రబాబు ముందు చెప్పుకొచ్చారు. మనం అనవసరంగా జగన్ను టార్గెట్ చేయడం వల్ల ఆయనపై ప్రజల్లో నిరంతరం చర్చకు వచ్చేలాగా చేస్తున్నామేమో అన్న సందేహాలను వ్యక్తం చేశారు. కానీ దీని విషయంలో చంద్రబాబు చాలా తీవ్రంగా స్పందించారు. %--%నాకు తెలియదా? మీరా నాకు చెప్పేది? నేను తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. మీరు ఒక్కసారి గెలిచారు. మీరు నాకు పాఠాలు చెబుతారా?%--% అంటూ చంద్రబాబు సీరియస్ అయ్యారు. కానీ వారు చెప్పిన దాంట్లో ఒకంత వాస్తవం అయితే లేకపోలేదు.

ఎందుకంటే అతిగా విమర్శిస్తూ పోతే జగన్‌ను విలన్‌గా చూపిస్తూ పోతే ప్రజల్లో ఆయన పట్ల సానుకూలత, సానుభూతి పెరిగే అవకాశం లేకపోలేదు, ఇది రాజకీయాల్లో సహజంగా ఏర్పడేటటువంటి ఒక ప్రక్రియ. గతంలో జగన్ కూడా పవన్ కళ్యాణ్ ను పదేపదే విమర్శించడం వల్ల కాపులంతా ఏకమయ్యే పరిస్థితిని తీసుకువచ్చారు. ఇది ఆయనకు ఎంత మేలు చేసిందో ఎంత కీడు చేసిందో అందరికీ తెలిసిందే. అదే విధంగా చంద్రబాబును ఇక జైలుకే పరిమితం చేయాలి అని ఊహించి ఆయనను ఇబ్బంది పెట్టిన తీరు, అసలు టిడిపి లేకుండా చేయాలి.. మనమే 30 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలి.. అనే విధంగా వ్యవహరించిన విధానం వంటివి కూడా జగన్ను తీవ్ర స్థాయిలో ఇరకాటంలోకి నెట్టి చివరకు ఏం చేశాయి అనేది అందరికీ అర్థమైంది.

ఇంత పరిస్థితి టిడిపికి రాకపోయినా ఇప్పుడు జనంలో జగన్ గురించి చర్చ వచ్చేలాగా చంద్రబాబు పదేపదే ఆయనను టార్గెట్ చేయడం మంచిది కాదన్నది పార్టీ నాయకులు సూచిస్తున్న మాట. అవకాశం, అవసరం, సందర్భాన్ని బట్టి ప్రతిపక్షాన్ని విమర్శించడం వరకు తప్పు లేదని, కానీ ప్రతి విషయంలోను జగన్‌ను టార్గెట్ చేయటం ప్రతి విషయాన్ని ఆయనకు ముడిపెట్టి విమర్శించడం వల్ల కొత్తగా వచ్చే లాభం ఏమీ లేదని అంటున్నారు. మరి ఈ విషయంలో చంద్రబాబు ఏ వ్యూహంతో ఉన్నారు అనేది తెలియాల్సి ఉంది.

## పాకిస్తాన్ కి మైక్రోసాఫ్ట్ గుడ్ బై.. రోడ్డు మీదకు వచ్చిన పాకిస్తాన్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్




ప్రపంచంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థలలో ఒకటైన మైక్రోసాఫ్ట్ పాకిస్తాన్‌లో తన 25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పలికింది. అధికారికంగా ప్రకటన రానప్పటికీ పాకిస్తాన్‌లోని మైక్రోసాఫ్ట్ సీఈవో జవాద్ రెహ్మాన్ "ఇది ఒక శకానికి ముగింపు" అని వ్యాఖ్యానించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నిర్ణయంతో అక్కడ పనిచేస్తున్న అనేక మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ రోడ్డెక్కారు. వారి నిరాశ, అనిశ్చితి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. పాకిస్తాన్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మైక్రోసాఫ్ట్ తమ కార్యకలాపాలను నిలిపివేయడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. తమ దేశ పరిస్థితులు సరిగా లేనందుకు తాము బాధ్యులమా అని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామం ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

### 25 ఏళ్ల సేవలకు ముగింపు

మైక్రోసాఫ్ట్ పాకిస్తాన్‌లో 2000, మార్చి 7న తన కార్యకలాపాలను ప్రారంభించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా అనేక రంగాలలో కీలక సేవలందిస్తూ 'డిజిటల్ పాకిస్తాన్' కలను సాకారం చేయడానికి కృషి చేసింది. గ్రామీణ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు, విద్యాసంస్థలతో భాగస్వామ్యం, యువతకు సాంకేతిక శిక్షణ, చిన్న వ్యాపారాలకు సాంకేతిక మద్దతు వంటి అనేక మైలురాళ్లను అధిగమించింది.

### ఎందుకు నిష్క్రమణ?

మైక్రోసాఫ్ట్ ఈ నిర్ణయానికి రావడానికి గల కారణాలపై స్పష్టమైన ప్రకటన వెలువడనప్పటికీ నిపుణుల అంచనాల ప్రకారం పాకిస్తాన్‌లోని రాజకీయ, ఆర్థిక అస్థిరతలే ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. తరచుగా మారుతున్న ప్రభుత్వాలతో స్థిరత్వం లేని రాజకీయ వాతావరణం నెలకొంది. భారీ పన్నుల భారంతో వ్యాపార కార్యకలాపాలపై అధిక పన్నులు గుదిబండగా మారాయి. కరెన్సీ విలువ క్షీణతతో దేశ కరెన్సీ విలువ నిరంతరం పడిపోవడం మైక్రోసాఫ్ట్ కు భారంగా మారింది. టెక్నాలజీ దిగుమతుల్లో ఆంక్షలు.. సాంకేతిక దిగుమతులపై పరిమితులు... పెట్టుబడులపై భద్రతా సందేహాలు.. విదేశీ పెట్టుబడులకు భద్రత లేదనే అంచనాలు... మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు పెద్ద దెబ్బగా మారాయి.

### ఆర్థిక సంక్షోభం తీవ్రత

పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయిలో ఉంది. 2024 ఆర్థిక సంవత్సరానికి పాకిస్తాన్ వాణిజ్య లోటు $24.4 బిలియన్లకు పెరిగింది. జూన్ 2025 నాటికి విదేశీ మారక నిల్వలు $11.5 బిలియన్లకు పడిపోయాయి. ఈ పరిస్థితి విదేశీ సంస్థల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతూ దేశానికి వచ్చే అవకాశాలను తగ్గించింది.

### పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడి ఆవేదన

ఈ సందర్భంగా పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఆరిఫ్ అల్వీ స్పందిస్తూ "మైక్రోసాఫ్ట్ నిష్క్రమణ పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితికి పెద్ద దెబ్బ. రాజకీయ అస్థిరత వల్ల అవకాశాలు చేజారిపోతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో బిల్ గేట్స్‌తో తాను మాట్లాడినప్పుడు, పాకిస్తాన్‌లో పెట్టుబడులపై ఆసక్తి చూపారని ఆయన గుర్తు చేసుకున్నారు. సత్య నాదెళ్ల, అప్పటి ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌తో చర్చలు కూడా జరిగాయని, అయితే ఆ తర్వాత ప్రభుత్వ మార్పులు, అనిశ్చిత పరిస్థితులు మైక్రోసాఫ్ట్‌ను వియత్నాం వంటి ప్రత్యామ్నాయ దేశాల వైపు మళ్లించాయని వివరించారు.

### రోడ్డునపడ్డ ఇంజనీర్లు.. భవిష్యత్తు ప్రశ్నార్థకం

మైక్రోసాఫ్ట్ నిష్క్రమణతో పాటు, పాకిస్తాన్‌లోని అనేక మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఈ కంపెనీలో పనిచేసిన ఇంజనీర్లు ఇప్పుడు తమ భవిష్యత్తు ఏమిటని ఆందోళనలో ఉన్నారు. రోడ్డున పడి ఆందోళనలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. దేశంలోని ఇతర టెక్ కంపెనీలు కూడా తమ వ్యాపార వ్యూహాలను పునరాలోచిస్తున్నాయని సమాచారం. ఒక ప్రఖ్యాత టెక్ దిగ్గజం ఒక దేశాన్ని విడిచి వెళితే, అది కేవలం వ్యాపారపరంగా మాత్రమే కాకుండా ఆ దేశ స్థిరత్వంపై, ప్రపంచ పెట్టుబడిదారుల నమ్మకంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మైక్రోసాఫ్ట్ నిష్క్రమణ పాకిస్తాన్‌కు ఒక గుణపాఠం. అయితే దీన్ని ఒక సవాలుగా స్వీకరించి, వ్యవస్థల పునర్నిర్మాణం వైపు అడుగులు వేయడం ఆ దేశానికి తక్షణ అవసరం.

## జగన్.. మీ ప్రత్యర్థి ఎవరో తేల్చుకున్నారా ..!



వైసీపీ అధినేత జగన్‌కు రాజకీయ ప్రత్యర్థి ఎవరు? అంటే.. తడుముకోకుండా.. చెప్పే మాట చంద్రబాబు!. ఇది వైసీపీ నాయకులే కాదు.. జగన్ కూడా ఇదే భావనతో ఉన్నారు. ఉంటున్నారు కూడా!. కానీ, చంద్రబా బు కంటే కూడా.. బలమైన ప్రత్యర్థి, జగన్‌ను ఓడించి తీరుతామని చెబుతున్న నాయకుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఈయనే అసలు సిసలు ప్రత్యర్థి.. అనడంలో సందేహం లేదు. అయితే.. ఈ విషయాన్ని వైసీపీ గ్రహించడంలో కొంత తాత్సారం చేస్తోందన్నది వాస్తవం. 2014కు ముందు జరిగిన పరిణామాలను గమనించినా.. తర్వాత జరిగిన పరిణామాలను గమనించినా వైసీ పీకి ప్రధాన ప్రత్యర్థి.. పార్టీ కాదు.. వ్యక్తే. ఆయనే పవన్ కల్యాణ్. 2014 ఎన్నికల్లో తాను పోటీ నుంచి దూరంగా ఉన్నా.. అప్పటి కూటమి.. బీజేపీ–టీడీపీలకు మద్దతు ఇవ్వడం ద్వారా తన అభిమాన గణాన్ని ఈ కూటమి వైపు నడిపించారన్నది వాస్తవం. దీంతో 2014లో దక్కాల్సిన అధికారం వైసీపీకి దక్కలేదు. ఇక, 2019 విషయానికి వస్తే.. ఇక్కడ కూడా పవనే జగన్‌కు ప్రత్యర్థి.

అయితే.. అప్పటి వ్యూహం మాత్రం కొంత మేరకు బెడిసి కొట్టింది. అప్పటి టీడీపీ–బీజేపీల మధ్య విభే దా లు రావడం.. ప్రజల్లో ప్రత్యేక హోదాపై ఆశలు ఉండడం. అదేసమయంలో అవినీతి.. ఆరోపణలు కూడా ఎక్కువగా రావడంతో పవన్ చాలా తెలివిగా.. వేర్వేరుగా పోటీకి దిగారు. నిజానికి అప్పట్లో వేర్వేరుగా చేసిన సమయంలో బీజేపీ–టీడీపీ–జనసేనకు ఆశించిన మేరకు సీట్లు వచ్చినా.. తిరిగి చేతులుకలిపేవారు. కానీ.. గుండుగుత్తగా జనం వైసీపీకి మద్దతు పలికారు.

ఇక, 2024 ఎన్నికలకు వచ్చేసరికి నేరుగానే జగన్‌ను టార్గెట్‌చేసి అధికారం నుంచి దింపేస్తామని ప్రకటిం చిన విషయం తెలిసిందే. అదే జరిగింది. అంటే.. మొత్తంగా జగన్ రాజకీయాలను నిశితంగా గమనిస్తున్న నాయకుల్లో పవన్ ముందు వరుసలో ఉన్నారన్నది సందేహం లేదు. సో.. జగన్ రాజకీయ ప్రత్యర్థి కూడా ఆయనే. తాజాగా కూడా.. మరోసారి అధికారంలోకి ఎలా వస్తారో చూస్తామన్న సవాల్ విసరడం ద్వారా.. టీడీపీకంటే ఎక్కువగా వైసీపీని నిలువరించేందుకు పవన్ వ్యక్తిగతంగా ఎంత ప్రయత్నం చేయొచ్చే.. అర్థం అవుతుంది.రాజకీయాల్లో దీనిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఏ నాయకుడి ఇష్టం వారిది. అయితే.. ఒక యుద్ధానికి దిగినప్పుడు లేదా.. దిగుతున్నట్టు అసలు ప్రత్యర్థి ఎవరు? అనేది తెలుసుకోకుండా అడుగులు వేస్తే.. అది ప్రమాదకరం. సో.. ఇప్పటికైనా.. వైసీపీ అధినేత జగన్.. తన ప్రత్యర్థి ఎవరు? అనేది తెలుసుకుని అడుగు లు వేస్తే.. అందుకు తగిన విధంగా తన వ్యూహాన్ని మలుచుకుంటే తప్ప.. తిరిగి ఆయన భావిస్తున్నట్టు అధికారం దక్కడం అనేది జరగకపోవచ్చు.

# 14 ఏళ్లకే ఆల్‌టైం రికార్డ్ బద్దలు: ఇంగ్లాండ్‌ను చితక్కొట్టిన సూర్యవంశీ.. 52 బంతుల్లోనే సెంచరీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ అండర్19 తో జరుగుతున్న యూత్ సిరీస్‌లో టీమిండియా ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నాలుగో వన్డేలో చెలరేగి ఆడాడు. ఆడుతుంది వన్డే అయినప్పటికీ.. టీ20 తరహాలో చెలరేగిపోయాడు. శనివారం (జూలై 5) వొర్సెస్టర్‌లో జరుగుతున్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ బౌలర్లను చితక్కొడుతూ కేవలం 52 బంతుల్లోనే తన సెంచరీ మార్క్ అందుకున్నాడు. వైభవ్ ఇన్నింగ్స్ లో 10 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. 19వ ఓవర్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ రాల్ఫీ ఆల్బర్ట్ బౌలింగ్‌లో సింగిల్ తో సెంచరీ మార్క్ అందుకున్నాడు.

ఓవరాల్ గా సూర్యవంశీ 78 బంతుల్లో 13 ఫోర్లు, 10 సిక్సర్లతో 143 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్ తో సూర్యవంశీ మెన్స్ యూత్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన సెంచరీని నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. పాకిస్తాన్ ఆటగాడు కమ్రాన్ గులాం 53 బంతుల్లో చేసిన సెంచరీని సూర్యవంశీ బద్దలు కొట్టాడు. ఆరంభం నుంచి వైభవ్.. దూకుడుగా ఆడాడు. ఈ 14 ఏళ్ళ కుర్రాడిని ఆపడానికి ఇంగ్లాండ్ బౌలర్ల వద్ద సమాధానమే లేకుండా పోయింది. ఈ సిరీస్ లో అంతకముందు హాఫ్ సెంచరీలతో అదరగొట్టిన ఈ బీహార్ చిచ్చర పిడుగు నేడు ఏకంగా సెంచరీ చేసి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేస్తున్న ఇండియా అండర్ 19 ప్రస్తుతం 31 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసింది. సూర్యవంశీ (143) రికార్డ్ సెంచరీకి తోడు విహాన్ మల్హోత్రా (63) హాఫ్ సెంచరీ చేసి రాణించాడు. ఆయుష్ మాత్రే 5 పరుగులే చేసి ఔటయ్యాడు.

# చివరి టెస్ట్ ఆడేశాడా: రీ ఎంట్రీలోనూ ఘోరంగా.. ప్రమాదంలో కరుణ్ టెస్ట్ కెరీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవాళీ క్రికెట్ లో అసాధారణంగా రాణించి ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలో చోటు సంపాదించిన కరుణ్ నాయర్ ప్రస్తుతం ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ఘోరంగా విఫలమవుతున్నాడు. ఇంగ్లాండ్ తో లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో డకౌటయ్యాడు. పోప్ పట్టిన సూపర్ క్యాచ్ కు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్ లో 20 పరుగులే చేసి నిరాశపరిచాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తో ఎడ్జ్ బాస్టన్ లో జరుగుతున్న రెండో టెస్టులో సాయి సుదర్శన్ లాంటి యంగ్ టాలెంటెడ్ బ్యాటర్ ను పక్కనపెట్టి జట్టు యాజమాన్యం కరుణ్ నాయర్ కు మూడో స్థానంలో ప్రమోషన్ ఇచ్చారు. అయితే వచ్చిన ఈ అవకాశాన్ని కరుణ్ వినియోగించుకోలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్ లో 31 పరుగులు చేసి పర్వాలేదనిపించినా రెండో ఇన్నింగ్స్ లో 26 పరుగులే చేసి విఫలమయ్యాడు. వరుసగా రెండు టెస్టుల్లో నాలుగు ఇన్నింగ్స్ ల్లో 19 యావరేజ్ తో ఈ కర్ణాటక బ్యాటర్ 77 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. రాహుల్, గిల్, జైశ్వాల్, పంత్ అద్భుతంగా రాణిస్తున్నా ఈ వెటరన్ ప్లేయర్ మాత్రం విఫలమయ్యాడు. మూడో టెస్టులో కరుణ్ కు ఛాన్స్ దక్కే అవకాశం కనిపించడం లేదు. ఒక్కసారి టీంఇండియాలో ఛాన్స్ కోల్పోతే మళ్ళీ ఎంట్రీ ఇవ్వడం చాలా కష్టం. అతని వయసు కూడా 33 ఏళ్ళు కావడం మైనస్ గా మారింది. 2016 లో ఇంగ్లాండ్ పై చెన్నై వేదికగా ట్రిపుల్ సెంచరీ కొట్టి భారత క్రికెట్ తరపున ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్ గా నిలిచాడు. భారత్ తరపున టెస్టులో ట్రిపుల్ సెంచరీ ఒక్కసారిగా అందరి దృష్టి తనవైపుకు తిప్పుకున్నాడు. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత టెస్టు క్రికెట్‌లో భారత్ తరపున ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా సరికొత్త చరిత్ర నెలకొల్పాడు. చెన్నై వేదికగా జరిగిన ఈ టెస్టులో 381 బంతుల్లో 303 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. 2017 లో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర ట్రోఫీలో స్థానం దక్కించుకున్న కరుణ్ విఫలమయ్యాడు. ఒక్క సిరీస్ లో విఫలమైనందుకే ఈ కర్ణాటక స్టార్ ను పక్కన పెట్టడం ఆశ్చర్యం కలిగించింది. కరుణ్ కు అన్యాయం జరిగిందని చాలామంది ఆరోపించారు.

# వన్డేల్లో ద్వైపాక్షిక సిరీస్ తొలగించండి.. ఐసీసీకి క్లాసన్ డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ టీ20 లీగ్ లు ఆడుతూ బిజీగా ఉన్నాడు. ఇటీవలే ఐపీఎల్ ముగించుకున్న ఈ సఫారీ వికెట్ కీపర్ బ్యాటర్.. ప్రస్తుతం మేజర్ లీగ్ క్రికెట్ లో సియాటెల్ ఆర్కాస్ కు ఆడుతున్నాడు. ఈ లీగ్ తుది దశకు చేరుకుంటున్న తరుణంలో క్లాసన్ అంతర్జాతీయ క్రికెట్ లో వన్డేలపై హాట్ కామెంట్స్ చేశాడు. ఐసీసీకి తన డిమాండ్ ను తెలియజేస్తూ వన్డేల్లో ద్వైపాక్షిక సిరీస్ రద్దు చేయాలని కోరాడు. హెన్రిచ్ క్లాసెన్ ఇటీవల క్రిక్‌బజ్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. అంతర్జాతీయ క్యాలెండర్‌లో ద్వైపాక్షిక వన్డే మ్యాచ్‌లు ఇకపై అవసరం లేదని సూచిస్తూ. బదులుగా జట్లు మరిన్ని టెస్ట్ మ్యాచ్‌లు ఆడాలని ఆయన కోరారు. “ నేను కోరుకునే ఏకైక మార్పు ద్వైపాక్షిక వన్డే క్రికెట్‌ను అంతర్జాతీయ క్రికెట్ నుండి దూరంగా ఉంచడమే. ఎక్కువ టెస్ట్ మ్యాచ్‌లు ఆడని జట్లకు ఎక్కువ టెస్ట్ మ్యాచ్‌లు ఇవ్వండి. ఎక్కువ టీ20 క్రికెట్ కు ప్రాధాన్యమివ్వండి”. అని క్లాసెన్ క్రికెట్ క్రికెట్ గురించి తన అభిప్రాయాలను తెలపాల్సిందిగా కోరినప్పుడు ఈ విధంగా చెప్పుకొచ్చాడు. సౌతాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ గా పరిమిత ఓవర్ల క్రికెట్ లో అదరగొడుతున్న హెన్రిచ్ క్లాసెన్ సోమవారం (జూన్ 2) అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యానికి గురి చేశాడు. వైట్ బాల్ ఫార్మాట్ లో తన పవర్ హిట్టింగ్ తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసే క్లాసన్ క్రికెట్ కు గుడ్ బై చెప్పడం సంచలనంగా మారింది. 33 ఏళ్ళ క్లాసన్ సౌతాఫ్రికా తరపున 60 వన్డేల్లో 2141 పరుగులు.. 58 టీ20ల్లో 1000 పరుగులు చేశాడు. ఓవరాల్ గా తన అంతర్జాతీయ కెరీర్ లో 4 సెంచరీలు.. 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. క్లాసన్ 2024లో టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్ట్ ఫార్మాట్ లో కేవలం నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడు. 2019లో రాంచీ వేదికగా భారత్‌పై అరంగేట్రం తొలి టెస్ట్ ఆడిన క్లాసన్.. 2023లో వెస్టిండీస్‌పై తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ నాలుగు టెస్టుల్లో 13 యావరేజ్ తో 104 పరుగులు చేశాడు. సిడ్నీలో ఆస్ట్రేలియాపై చేసిన 35 పరుగులు క్లాసన్ టెస్టు కెరీర్ లో అత్యధికం.

# పిల్లల కోసం విడాకులు తీసుకున్న నటి!



వైవాహిక పుకార్ల మధ్య నుస్రత్ జహాన్ గ్లామరస్ లుక్‌తో తలదా చుకుంది



బాలీవుడ్ నటి ఛాహత్ ఖన్నా గురించి పరిచయం అవసరం లేదు. ‘ది ఫిలిం’, ‘థాంక్యూ’, ‘ప్రస్థానం’, ‘యాత్రాస్’ లాంటి చిత్రాలతో సుపరిచితమే. బుల్లి తెరపైనా అమ్మడు బాగా ఫేమస్. ‘ఖుబూల్’ హై వంటి సీరియల్ ఆమెకు అక్కడా మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. కెరీర్ పరంగా ఎలాంటి ఢోకాలేదు. కానీ వ్యక్తి గత జీవితంలో మాత్రం ఛాహత్ కూడా చాలా ఎదురుదెబ్బలే తిన్నది. 2006 లో భరత్ నర్సింగ్ ను వివాహం చేసుకుంది. కానీ ఆ బంధం ఏడాది కూడా నిలబడలేదు. పెళ్లైన నాలుగు నెలల్లోనే వీగిపోయింది. అటుపై 2013 లో పర్హాన్ మీర్జాను పెళ్లాడింది. కానీ ఐదేళ్ల కాపురం అనంతరం ఆ జోడీ కూడా విడాకులతో వేరైంది. అయితే రెండవ సారి విడాకుల విషయంలో ఛాహత్ ఖాన్నా ఓ కొత్త కారణాన్ని రివీల్ చేసింది. ఆమె మాటలు ప్రకారం భర్తతో ఎలాంటి వివాదం లేకుండానే విడాకులు తీసుకున్నట్లు కనిపిస్తుంది. పిల్లల భవిష్యత్ కోసమే విడాకులు తప్ప మరో కారణం లేదంది. - నాకెప్పుడు సరైంది అనిపిస్తేనే చేస్తాను. దానికే కట్టుబడి ఉంటాను. ఏదైనా తప్పు అనిపిస్తే అలాంటి పని జోలికి వెళ్లను. ఎవరైనా తప్పు చేసినా ధైర్యంగా నిలబడి ప్రశ్నిస్తాను. ఆ ధైర్యం, తెగువ నాలో ఉన్నాయి. తప్పు విష యంలో ప్రపంచమంతా ఒక్క వైపు ఉన్నా? నేను మరోవైపు ఉంటాను. ఆ రకమైన నమ్మకం, ధైర్యం నాకున్నాయి. అలాంటి స్వభావం నాకు చిన్నప్పటి నుంచే అలవాటైంది. పిల్లల కోసం ఎక్కువగా లోచిస్తాను. అలాగే వివాహ బంధం ఎంత బలంగా ఉందన్నది చూసుకుంటాను. సరిగ్గా లేని బంధంలో కొనసాగకూడదు అన్నది నా అభిప్రాయం. ఎందుకంటే పిల్లల కంటే ఏదీ ఎక్కువ కాదు. మనకంటే ఎక్కువగా పిల్లలు ప్రభావితం అవుతారు. అది కలిగించే నష్టం మనకు తెలియకుండానే జరిగిపోతుంది. వారు పెద్దాయ్యాక వారి స్నేహితుల నుంచే ఇలాంటి విషయలు మనకు తెలుస్తాయి. అందుకే కుమార్తెల కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోక తప్పలేదని-తెలిపింది.



కావ్య కళ్యాణ్‌రామ్ సంతోష కరమైన దృశ్యాన్ని పంచు కున్నారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com